RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 78 ISSUE NO : 78 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం, సెప్టెంబర్, 10, 2025 Wednesday, September, 10, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|

## తెలంగాణలో మళ్ళీ గ్రూప్-1 మెయిన్స్

### గ్రూప్ 1 మెయిన్స్ మెరిట్ లిస్ట్ రద్దు చేసిన హైకోర్టు



**హైదరాబాద్, సెప్టెంబర్, 9, తెలంగాణ దిశ :** గ్రూప్-1పై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గ్రూప్-1 పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు.. మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ చేయాలని టీజీపీఎస్సీకి ఆదేశం.. రీవాల్యుయేషన్ ఆధారంగా ఫలితాలు వెల్లడించాలని టీజీపీఎస్సీకి ఆదేశం.. సాధ్యంకాకపోతే పరీక్షలు మళ్లీనిర్వహించాల న్న హైకోర్టు.. మెయిన్స్ మెరిట్ లిస్ట్ను హైకోర్టు రద్దు చేసింది. మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పరీక్షలు రద్దు చేయాలని కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకుజరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆపరీక్షల ఫలితాలను టీజీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం,కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలవురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు.

## భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో

# ఎన్డీయేదే గెలుపు

## భారత కొత్త ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

### ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్.. తొలి ఓటు వేసిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమికే గెలుపు సొంతమైంది. ఇక భారతదేశానికి కొత్త ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కాబోతున్నారు. ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేసిన బి.సుదర్శన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో ఓడిపోయారు. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఈ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీ యే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణ న్‌కు 452 ఓట్లు రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలబరిలో అధికార కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూ టమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ మంగళవారం ఉదయం ప్రారంభమైంది. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101వసుధ'లో ఉదయం 10 గంటలకు ఓటింగ్ మొదలైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిఓటు వేశారు. ఆ తర్వాత ఒక్కొక్కుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, విపక్ష కాంగ్రెస్ కూటములు దక్షిణాదికే చెందిన వారిని ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ప్రకటించాయి.

ఎన్డీయే తరపున తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్, ఇండీ కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీచేస్తున్నవిషయం తెలిసిందే. ఈఎన్నికలో రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. ఈ ఎన్నిక రహస్య బ్యాలెట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. లోక్‌సభలో 542 మంది సభ్యులు, రాజ్యసభలో 239 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా కలిసి మొత్తం 781 మంది ఉన్నారు. ఇందులో ప్రతి సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే ఉంటుంది. మెజార్టీ మార్కు 391 కాగా, బీఆర్ఎస్(4),బీజేడీ (7)లు పోలింగ్‌కు దూరంగా ఉంటామని ఇప్పటికే ప్రకటించాయి. దీంతో 386 ఓట్లు దక్కించుకున్నవారు విజేతగా నిలువనున్నారు. అధికార ఎన్డీయే కూటమికి ఇప్పటి వరకు 425 సభ్యులబలముంది. 11మంది సభ్యులున్న వైసీపీ, స్వతంత్రులమద్దతుతో మెజార్టీ 439కిపెరిగింది. అటు విపక్షాల ఇండియా కూటమికి 324 మంది బలముంది. కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా విపక్ష అభ్యర్థి విజయానికి దూరంగానే కనిపిస్తుంది. దీంతో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపు ఖాయమే.!

## ఆశ లేకపోతే..

# జీవితమే లేదు

### సీఎం పోస్టుపై డీకే ఆసక్తికర వ్యాఖ్యలు...



**బెంగళూరు,సెప్టెంబర్ 09:**కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో అధికార మార్పిడి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రిమార్పు అంశంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈ మేరకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆశ లేకపోతే.. జీవితమే లేదని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందంటూ పేర్కొన్నారు.ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2025 సదస్సులో డీకే శివకుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 'కాంగ్రెస్ ప్రభుత్వంలోని రెండో సగభాగం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారా..?' అన్న ప్రశ్న ఆయనకు ఎదురైంది. దీనికి డీకే స్పందిస్తూ.. 'నేను దీనికి సమాధానం చెప్పలేను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతో జీవించాలి. ఆశ లేకపోతే.. జీవితమే లేదు' అంటూ చెప్పుకొచ్చారు. సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ్‌దేనని తెలిపారు. హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని చెప్పారు. హైకమాండ్ ఏం నిర్ణయిస్తే.. దాన్ని అంగీకరిస్తామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

## క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు

# ప్రత్యేక కార్యాచరణ

### - క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ప్రారంభోత్సవంలో మంత్రి రాజనర్సింహ...



**హైదరాబాద్, సెప్టెంబర్, 9, తెలంగాణ దిశ :** రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి పై యుద్ధం మొదలైందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 34 మెడికల్ కళాశాలలో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను వర్చువల్ గా ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యంత ప్రమాదకర స్థాయిలో క్యాన్సర్ వ్యాధి ప్రబలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 55 వేల మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. రానున్న కొన్ని రోజుల్లోనే అది 60 నుంచి 70 వేలకు చేరుకోనుందని ఇది ఆందోళన కలిగించే విషయం అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించారని అన్నారు. అందులో భాగంగా ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నూరి దత్తాత్రేయను రాష్ట్ర అడ్వైజర్ గా నియమించడం జరిగిందన్నారు.

## నిర్మలా సీతారామన్‌తో

# సీఎం రేవంత్ భేటీ..



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 09:** ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపట్టి క్రితం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇటీవల తెలంగాణ లో భారీ వర్షాల కారణంగా జరిగిన పంట, ఆస్తి నష్టంపై అధికారులు ఇచ్చిన నివేదకను కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్‌కు అందజేశారు. అనుకోని విపత్తుతో సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రానికి వెంటనే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతోన్న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లఏర్పాటును సీఎం రేవంత్ రెడ్డి, నిర్మలా సీతారామన్‌కు వివరించారు. వాటి నిర్మాణానికి కేంద్రం నుంచి కూడా నిధులు మంజూరు చేయాలని కోరినట్లుగా సమాచారం. కాగా,అంతకు ముందు పార్లమెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా)తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ వివాదాస్పద వ్యాఖ్యలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 09, తెలంగాణ దిశ :** పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన వారు తాము పార్టీ మారామని ధైర్యంగా చెప్పుకునే పరిస్థితి లేదని విమర్శించారు. పుంలింగం, స్త్రీ లింగం రెండు లింగాలు ఉంటాయి. కానీ సీఎం భాషలో చెప్పాలంటే పార్టీ మారిన ఎమ్మెల్యే తాము ఏ లింగమో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వారికి ఓటు వేసి గెలిపించినందుకు మా కార్యకర్తలు బాధపడుతున్నారన్నారన్నారు.

జడ్చర్లలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ కావడంపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించారు.

పది మంది ఎమ్మెల్యేలు మా పార్టీలో చేరారని ఇటీవల పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో స్పష్టంగా చెప్పారు. పీసీసీ చీఫ్ నేరాంగీకారం చేశాక ఈ విషయంలో ఇంకాచర్చ దేనికి? ఆ పది మంది ఎమ్మెల్యేలపై వేటు వేయడానికి స్పీకర్ కు మోహమాటం దేనికి అని ప్రశ్నించారు.

## నేపాల్‌లో ఆగని ఆందోళనలు..



### మాజీ ప్రధాని భార్య సజీవ దహనం

**ఖాట్మాండు:** సోషల్ మీడియా బ్యాన్‌తో నేపాల్‌లో ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు. ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగాఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65)ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. ఇం టిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అ య్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి. నిర సనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధా ని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించా రు. ఆమె చికిత్స పొందుతూ మరణించారు.


## బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్.. టీడీపీలోకి మల్లారెడ్డి..?

**హైదరాబాద్,సెప్టెంబర్ 09, తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పరిచయం అక్కర్లేని పేరు. ఏదో ఇష్యూలో నిత్యం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టే మల్లారెడ్డి రాజకీయ భవిష్యత్ పై రకరకాల ఊహాగానాలు పెరుగుతున్నాయి. గతంలో ఏపీలో భూములు విక్రయించి తెలంగాణలో కొనుగోలు చేస్తే చంద్రబాబు వచ్చాక అంతా రివర్స్ అయిందన్నారు. తెలంగాణలో భూముల రేట్లు పడిపోయాయన్నారు. అయితే మల్లారెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది.



## గ్రూప్-1 విషయంలో హైకోర్టు తీర్పును గౌరవిస్తాం..

### - మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, సెప్టెంబర్, 9,, తెలంగాణ దిశ :** గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ మెరిట్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

జనరల్ ర్యాంకి ంగ్ లిస్ట్,మార్కుల జాబితాను ఉన్నత ధర్మాసనం రద్దు చేసింది. ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం రీ కరక్షన్ చేపట్టాలని, 8 నెలల్లోపు ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోర్టు టీజీపీఎస్సీ కి ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ అలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే గ్రూప్-1 అంశంపై తాజాగా, మంత్రి జూపల్లి కృష్ణారావుస్పందించారు. గాంధీభవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యాక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

## - ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ)** :.పిల్లలను జన్మనిచ్చేది తల్లిదండ్రులతో పాటు సమాజం పట్ల బాధ్యతగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడుతూ గురువులు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ సమాజ రూపకల్పన జరుగుతుందన్నారు. ఉత్తమ సమాజ రూపకర్తలు గురువులేనన్నారు. ఏరంగంలోనైన ప్రతిభావంతులుగా రాణించాలంటే అందుకు కారణం గురువులేనన్నారు. గురువు యొక్క ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ఎంతో మంది టీచర్ల భాగస్వామ్యంతోనే చాలా మంది ఉన్నతమైన పదవులలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుడంటే ఒక గ్రంధాలయమని, విద్యార్థిలోని నైపుణ్యాన్ని బయటికి తీసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మంచి చెప్పడమే కాకుండా తాము ఆచరిస్తూ ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యతో పాటు వినయం, సంస్కారం, జ్ఞానాన్ని అందించాలన్నారు. అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ విద్యా పరంగా రాష్ట్ర స్థాయిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రత్యేక స్థానంలో ఉందని, అందుకు ఉపాధ్యాయులే కారణమని అన్నారు. జిల్లాలో సుమారుగా 500 స్కూల్స్ ఉన్నాయని అందులో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీచర్స్ విద్య బోధనతో పాటు డాటా ఎంట్రీ, ఎలక్షన్ విధులు ఇలా అనేక సందర్భాలలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ తమ సేవలందిస్తారని అన్నారు. వివిధ రకాల సేవలు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించడమేనని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె సూచించారు. గత సంవత్సరం పదవ తరగతిలో కొంత మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ లో ఫెయిల్ అయ్యారని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో అందరూ ఉత్తీర్ణులైన కృషి చేయాలన్నారు. మారుతున్న టెక్నాలజీ ద్వారా వినూత్న పద్దతులలో విద్యనందించాలని అన్నారు. ప్రభుత్వ



బడుల బలోపేతం కోసం సమస్యలతో రావాలని... పరిష్కారంతో వెళ్లాలనిఅదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలలలో మౌళిక వసతులు, అదనపు గదుల సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని ఆమె కోరారు. ముందుగా అందరికి గురుపూజా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఆమె అభిప్రాయపడ్డారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 2050 నాటికి మరింత గ్రేటర్ గా హైదరాబాద్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ భవిష్యత్ వృద్ధిని దృష్టిలో పెట్టుకొని.. దాదాపు 30 వేల ఎకరాల భూమి అవసరమని హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ఇటీవల వెల్లడించారు. ఆయన ఢిల్లీలో జరిగిన నరెడ్కో సదస్సులో మాట్లాడుతూ.. నగరాన్ని దీర్ఘకాలికంగా విస్తరించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. మాస్టర్ ప్లాన్– 2050 రూపకల్పన ప్రస్తుతం జరుగుతోందని.. ఇందులో నగర అభివృద్ధి, పారిశ్రామిక జోన్లు, నివాస అవసరాలు, రవాణా సదుపాయాలు అన్నీ సమగ్రంగా చేర్చుతున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలోనే వెయ్యి ఎకరాల భూసేకరణ అవసరమని.. ఇప్పటికే సంబంధిత నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు. హైదరాబాద్ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు రీజినల్ రింగ్ రోడ్డు అత్యంత కీలకం కానుంది. ఇది 350 కిలోమీటర్ల పరిధిలో నిర్మించబడి, ఎన్హెచ్లను అనుసంధానించి, బయటి జిల్లాలకు వేగవంతమైన రాకపోకలు కల్పిస్తుంది. ఈ రోడ్డు పూర్తయితే రాజధాని నగరంపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడమే కాకుండా, పరిశ్రమల స్థాపన, గోదాములు, లాజిస్టిక్స్ హబ్ల అభివృద్ధికి పెద్ద ఊతమిస్తుంది. మల్టీమోడల్ ట్రాన్స్పోర్ట్ సిస్టమ్తో ఈ ప్రాజెక్ట్ సమన్వయం చేయబ డుతుందని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్గా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. అయితే ఈవృద్ధి మరింత విస్తరించేందుకు 'ఫోర్త్ సిటీ'(ఫ్యూచర్ సిటీ) అనే కాన్సెప్ట్పై ప్రభుత్వం దృష్టి సారించింది.

# ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు బైవాలెంట్ ఒరల్ పోలియో వ్యాక్సిన్

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఉమా గౌరీ





**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ)** :ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు బైవాలెంట్ ఒరల్ పోలియో వ్యాక్సిన్ వేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సి. ఉమా గౌరీ సూచించారు. మంగళవారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లతో సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాగౌరి మాట్లాడుతూ పోలియో, సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే (ఎస్ఎన్ఐడి) అక్టోబర్ 12 ఆదివారం జరగనున్నట్లు తెలిపారు. 0%-%5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ, నవజాత శిశువులు సహా, బైవాలెంట్ ఒరల్ పోలియో వ్యాక్సిన్ రెండు చుక్కలు వేయాలని వివరించారు. అక్టోబర్ 12న బూత్ డే యాక్టివిటీ కింద పోలియో బూత్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం అక్టోబర్ 13 నుండి 15 వరకు ఇంటి-ఇంటి పోలియో కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రయాణ ప్రదేశాలలో ఉన్న వారికి సులభంగా పోలియో చుక్కలు అందించేందుకు బస్ స్టాప్లు, రైల్వే స్టేషన్లలో ట్రాన్సిట్ బూత్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ స్క్రీనింగ్, ఫాలోఅప్ను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

అలాగే టిబి స్క్రీనింగ్ చేసి లబ్ధిదారుల వివరాలను పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించారు. తల్లి దండ్రులందరూ తమ పిల్లలను పోలియో చుక్కల కోసం సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, బస్ స్టాప్లు, రైల్వే స్టేషన్లు, టోల్ గేట్లు, ప్రధాన మార్కెట్ ప్రదేశాలు వంటి అందుబాటులో ఉన్న కేంద్రాలకు తప్పక తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ గీత, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సత్యవతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చంద్రకళ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ కౌశిక్, డాక్టర్ మురారీ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపట ఆవిష్కరణ

**నాగారం, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ)** :ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద లబ్ధిదారుడికి నెలకు ఐదు కిలోల బియ్యం అందజేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని రేషన్ షాప్ లో ఏర్పాటు చేశారు. ఈ మేరకు బిజెపి నాయకులు, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ గత కరోనా కాలం నుండి రాబోయే ఐదు సంవత్సరాల వరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడికి ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేస్తుందన్నారు. పేద ప్రజల ఆకలి తీరుస్తున్న నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ప్రతి రేషన్ షాప్ లో పెట్టాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి నెలా ఒక వ్యక్తికి 5 కిలోల బియ్యం, గోధుమలను ఉచితంగా అందించడం ద్వారా పేదలకు ఆహార భద్రత లక్ష్యంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా 80 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు



మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, రాకేష్ గౌడ్, జూపల్లి నరేష్, కృష్ణ చారి, రాజు, సతీష్, జిల్లా ఎండోమెంట్ సెల్ సంతోష్, మహిళా మోర్చా మున్సిపల్ అధ్యక్షురాలు జ్యోతి పాండే, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ) :** సీఎం సహాయనిది పథకాన్ని అనారోగ్యం బారినపడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కోరారు. గాజుల రామారం నివాసి దుంపల భాస్కరరావు అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే వెంటనే ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి రూ. 2.50 లక్షల విలువచేసే ఎల్ఓసిని మంజూరు చేశారు. మంగళవారం ఈ ఎల్ ఓ సి కాపీని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పి. నరసింహమూర్తి, టి. శ్రీనివాస్, కె. మల్లేష్, వీరయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా యారో యూత్ వినాయకుడి శోభాయాత్ర

- దేదీప్య మానమైన విద్యుత్తు దీపాలు
- దారి పొడువునా కళాకారుల ప్రదర్శనలు
- భక్తులను మంత్రముగ్ధులను చేసిన యువసేన గణనాధుని శోభాయాత్ర
- ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత





**కాప్రా, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ)** :వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాప్రాలో యారో యూత్అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వినాయకుని నిమజ్జన ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. యారో యూత్ అసోసియేషన్ నిర్వాహకులు గోగికార్ శివకుమార్, గోగికార్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గత 12 రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాధున్ని మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య దేదిప్య మానమైన విద్యుత్తు దీపాలతో కాప్రా చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కళాకారుల నృత్యాలతో భారీ ప్రదర్శన మధ్య వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు, పారిశ్రామిక వేత్తలు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయాలి

## - మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి



**మేడ్చల్, సెప్టెంబర్ 09 (తెలంగాణ దిశ)** :తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి మహిళకు అందే విధంగా మహిళా కాంగ్రెస్ నేతలు చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ సూచించారు. మంగళవారం మేడ్చల్ కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశం జరిగింది. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఏబి బ్లాక్ కమిటీల సంయుక్తాధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ రజిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తు ఒదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు లేనిపోని రాద్ధాంతం సృష్టించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలనకు మహిళలు బ్రహ్మరథం పడుతుంటే ప్రతిపక్ష పార్టీలు చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వీటిని మహిళా కాంగ్రెస్ నేతలు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. మహిళలు ఆర్థిక సామాజిక రంగాలలో రాణించాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సహకారాన్ని అందిస్తుందన్నారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళలకు పెద్దపీట వేసే అవకాశం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం మహిళా కాంగ్రెస్ నేతలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, బి బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, జిల్లా కార్యదర్శి మరీలు, మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు ప్రేమలత, గుండ్ల పోచంపల్లి మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, తూముకుంట అధ్యక్షురాలు నాగమణి, జిపిపల్లి వైస్ ప్రెసిడెంట్ శిల్ప, ప్రధాన కార్యదర్శి మమత, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు దుర్గ, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, మహిళా బోడుప్పల్ అధ్యక్షురాలు సమతా యాదవ్, మహిళా కీసర అధ్యక్షురాలు సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, ఇంచార్జ్ రజితలను మహిళా కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు.



# సంపాదకీయం

## ఊపందుకొంటున్న స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి.యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు.స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు.కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది.అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది. వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది.కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి.మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది.అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది.ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది.మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు.ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ.250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు.అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది.భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు.అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది."అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న. విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు..2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో డీఏపీ మొత్తం దిగుమతులు దాదాపు 45.7 లక్షల టన్నులు. యూరియా దాదాపు 56 లక్షల టన్నులు. ఎరువుల తయారీలో ఇది చాలా కీలకం.దేశీయంగా అవసరమైన ఖనిజాల కొరతతో పాటు అభివృద్ధి చెందిన మైనింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థ లేకపోవడం.లిథియం, కోబాల్ట్, మెగ్నీషియం, నికెల్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. అయితే, ఈ కీలకమైన ఖనిజ నిల్వలు భారత్‌లో పరిమితంగానే ఉన్నాయి. లేదంటే నిల్వలు ఉన్నప్పటికీ.. మైనింగ్ సాధ్యమయ్యే పరిస్థితి లేదు.ఆర్థిక వ్యవహారాల విశ్లేషకులు, జర్నలిస్ట్ నరేంద్ర తనేజా మాట్లాడుతూ, "భారతీయ పరిశ్రమలు ముడి చమురు, పెట్రోకెమికల్స్ దిగుమతులపై ఆధారపడి ఉన్నాయి. పెట్రోకెమికల్స్‌పై ఆధారపడని రంగం దాదాపుగా అరుదు. కానీ, ఈ అవసరాలన్నింటికీ భారత్ దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్‌లో ముడిచమురు నిల్వలు లేవని కాదు, కానీ అవి ఉన్నచోట్ల వాటిని వెలికితీయడంలోనూ సవాళ్లున్నాయి" అని అన్నారు.భారత్ దేశీయ రక్షణ రంగ ఉత్పత్తిని ప్రోత్సహించినప్పటికీ, రక్షణ పరమైన అవసరాల కోసం ఇప్పటికీ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడి ఉంది.యుద్ధ విమానాల నుంచి జలాంతర్గాముల వరకు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కూడా భారత్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది.2023 గణాంకాల ప్రకారం, భారత్ తన రక్షణ బడ్జెట్‌లో 36 శాతం దిగుమతులపైనే ఖర్చు చేసింది.జెట్ ఇంజిన్లు, రాడార్ల వంటి హైటెక్ పరికరాలను భారత్ ఇప్పటికీ దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది.ఇంకా, అధునాతన ఆయుధాల కోసం కూడా విదేశాలపై ఆధారపడుతోంది భారత్ దేశీయంగానూ రక్షణ రంగ ఉత్పత్తిని పెంచింది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### - మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ)** :మహిళలు అని రంగాల్లో రాణించాలని మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి అన్నారు. మంగళవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా కాంగ్రెస్ జిల్లా ఇంచార్జీ రజిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన మహిళలకు అందే విధంగా మహిళా కాంగ్రెస్ నేతలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కలంబ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు ఆరోగ్య పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని బాలికలకు శానిటరీ నాప్కిన్స్ అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో వార్డు, బూత్ కమిటీలు నియమించాలని సూచించారు. అదే విధంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆమె కోరారు. రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకి అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, బి బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, జిల్లా కార్యదర్శి మరీలు, మహిళా కాంగ్రెస్ మేడ్చల్ అధ్యక్షురాలు ప్రేమలత, గుండ్ల పోచంపల్లి మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, తూముకుంట అధ్యక్షురాలు నాగమణి, జిపి పల్లి వైస్ ప్రెసిడెంట్ శిల్ప, ప్రధాన కార్యదర్శి మమత పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు దుర్గ, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలు శోభారాణి, మహిళా బోడుప్పల్ అధ్యక్షురాలు సమతా యాదవ్, మహిళా కీసర అధ్యక్షురాలు సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, ఇంచార్జీ రజితలను మహిళా కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## జర్నలిస్టు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం...





**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ ఏఎస్ రావు సెంచరీ భవన్ లో సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు బెలిదె అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటుతో పాటు జర్నలిస్టుల సంక్షేమ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విస్తృతంగా చర్చించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమ కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పి. మల్లేష్ గౌడ్ (నినాదం), ప్రధాన కార్యదర్శిగా కుమార్ (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా కోలా సతీష్ కుమార్ (మెట్రో ఈవినింగ్) ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఎండి. రియాజ్(సిటీ టైమ్స్), గార్లపాటి శ్రీనివాస్ రావు (ప్రజాతంత్ర), ఎన్. శ్రీనివాస్ రెడ్డి,(ఇండియన్ క్రానికల్) కడారి శ్రీనివాస్,(జయబేరి), కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, (ప్రభ న్యూస్) సంయుక్త కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, (నేషనల్ ఎక్స్ ప్రెస్) గాడిపల్లి పరమేశ్వర్ (తెలంగాణ గళం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వెంకట్, కీర్తి శీనువాస్,మెరుగు విష్ణుమోహన్, ఎస్. మోహన్ రెడ్డి, యాట రాజు, కె. సైదులు, ఎం. చిత్తారి, సురేష్ సాగర్, సింగం రాజు, పాండు గౌడ్, వెంకటాపురం రవి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యం

### డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** బీసీలకు నిజమైన న్యాయం చేయగల పార్టీ బీజేపీ మాత్రమే. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను మతపరమైన ముస్లిం రిజర్వేషన్లుగా మార్చే రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకునేది కూడా బీజేపీ మాత్రమేనని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రా రావు సమక్షంలో బిజెపి పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారికంగా జనగణనతో పాటు కులగణన చేపట్టబోతున్న ఏకైక పార్టీ బీజేపీ. నిజమైన సామాజిక న్యాయానికి పునాదులు వేస్తున్న బీజేపీలో చేరడం ప్రజలకు నిజాయితీతో సేవ చేసే అవకాశం వస్తుందనే నా విశ్వాసం" అని అన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో రేవంత్ ప్రభుత్వం తప్పులు చేస్తూ మోసం చేసే ప్రయత్నం చేస్తోంది అని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్ కూడా ఈ అంశంలో నిజమైన చిత్తశుద్ధి చూపలేదని తెలిపారు. బీజేపీ మాత్రమే బీసీలకు న్యాయం చేయగలదనే నమ్మకంతోనే తాను పార్టీలో చేరినట్టు స్పష్టం చేశారు. "తర చేరిక పదవుల కోసం కాదు, సేవ కోసం. నా జీవితం అంతా బీసీల హక్కుల కోసం అంకితం" అని వకుళాభరణం తెలిపారు. ముస్లింలకు మతం ఆధారంగా ఇచ్చిన 4% రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధమని అప్పుడే తాను గట్టిగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీల వాటాను కాపాడుకోవడం, కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంపు అవసరం అని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రారంభమైన ఈ పోరాటాన్ని ఇప్పుడు జాతీయ వేదికపై ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.ఇక.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు అత్యవసర సమావేశం నిమిత్తం ఢిల్లీకి వెళ్లాల్సి వచ్చినా, ఉదయం ప్రత్యేకంగా కలసి డా. వకుళాభరణం గారికి శాలువా కప్పి అభినందించారు. ఈ నెల 3న కరీంనగర్‌లో జరగనున్న పార్టీ పదాధికారుల సమావేశానికి హాజరై, శ్రేణులకు పరిచయ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారని డా. వకుళాభరణం తెలిపారు.ఈ సందర్భంగా... డా. వకుళాభరణం బీసీల హక్కుల కోసం పోరాటం చేసిన విషయాలను రాజ్యసభ సభ్యుడు డా.కెలక్ష్మణ్ గారు గుర్తుచేశారు. బిజెపి ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని యావత్ బీసీ సమాజం అంతా నరేంద్ర మోదీ గారి నాయకత్వం పట్ల నమ్మకం, విశ్వాసంతో ఉందని లక్ష్మణ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు బీసీ కమిషన్ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బీసీ కమిషన్ సభ్యుడిగా, అనంతరం రెండోసారి హయాంలో బీసీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన అపార అనుభవం గల డా. వకుళాభరణం కృష్ణమోహన్ బిజెపిలో చేరిన సందర్భంగా వారిని బిజెపి కుటుంబంలోకి స్వాగతించారు. మేధావులు, సామాజిక వర్గాలు బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై వరుసగా పార్టీలో చేరుతున్నారని, ముఖ్యంగా కృష్ణమోహన్ గారు చేరిక పార్టీకి శక్తివంతమైన అస్త్రం అని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య గారు అన్నారు. కృష్ణమోహన్ గారు బీసీ కమిషన్ చైర్మన్‌గా కాకముందే, 30 ఏళ్లకు పైగా బీసీల హక్కుల కోసం పోరాడిన చరిత్ర కలిగిన నాయకుడు. 1986 నుంచే అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన మచ్చలేని, పవిత్రమైన నాయకత్వం మోడీ సిద్ధాంతాలతో కలసి బీజేపీకి పటిష్టతను తెస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనేక కుల సంఘాలు, నాయకులతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయని, సమాజ హితంలో ఎప్పుడూ ముందుండే వ్యక్తి అని ప్రశంసించారు. వకుళాభరణం కృష్ణమోహన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు బీసీ కమిషన్ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బీసీ కమిషన్ సభ్యుడిగా, అనంతరం రెండోసారి హయాంలో బీసీ కమిషన్ చైర్మన్‌గా సేవలందించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావు కండువా కప్పి స్వాగతించి, ప్రాథమిక సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ,జాతీయ హాజరయ్యారు. గుప్తా,మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కొల్లి మాధవి నియామకం పట్ల హర్షం

### భౌరంపేట మాజీ సర్పంచ్, బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 09, (తెలంగాణ దిశ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లి మాధవి నియామకం కావడం పట్ల భౌరంపేట మాజీ సర్పంచ్, బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ మేరకు కొల్లి మాధవిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ పార్టీకి చిత్తశుద్ధి అంకితాభావంతో పనిచేసే కొల్లి మాధవికి పార్టీ సముచిత స్థానం కల్పించిందన్నారు. పార్టీ పటిష్టత కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కోసం కొల్లి మాధవి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు..

## మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



**మహబూబ్‌నగర్, తెలంగాణ దిశ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గత 15 రోజుల నుంచి యూరియా కోసం రైతులు అల్లాడుతున్నారు. టోకెన్లు ఇచ్చి యూరియా ఇవ్వకపోవడంతో అసహనంతో రగిలిపోయిన రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున యూరియా కోసం చేరుకున్న రైతులు అక్కడ యూరియా లేదని తెలిసి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అంతటితో ఆగకుండా పాత బస్టాండ్ ముందు బైఠాయించారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో అక్కడి నుంచి నినాదాలు చేస్తూ కొత్త బస్టాండ్ చేరుకొని హైదరాబాద్-మహబూబ్‌నగర్ రహదారిపై రాస్తారోకోకు దిగారు. దీంతో అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. బస్టాండ్ ఎదురుగా రైతులు ఆందోళనకు దిగడంతో బస్సులన్నిటిని వేరే రూట్ ల నుంచి మళ్లించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం కుట్ర పూరితంగా రైతులకు యూరియా లభించకుండా చేస్తుందని విమర్శించారు. వందలాది మంది రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తుంటే యూరియా కొరతలేదని చెప్పడానికి ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని మాజీ మంత్రులు ఆరోపించారు. రైతులు నిజంగా యూరియా కోసం వస్తే వాళ్లంతా పార్టీ కార్యకర్తలు అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ నేతలు దమ్ముంటే ఇక్కడికి రండి.. రైతుల గోస వినండి అంటూ సవాల్ విసిరారు. యూరియా కొరతపై రైతుల ఆగ్రహావేశాలను తెలుసుకున్న మాజీ మంత్రులు హుటాహుటిన ఫోన్లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు పిలిపించారు. యూరియా కొరత ఉన్నది వాస్తవమేనని.. అందరికీ ఇవ్వాలని ఉద్దేశంతో వచ్చిన స్టాక్ వచ్చినట్లే ఇస్తున్నామని చెప్పారు. డిమాండ్ కు తగ్గట్టు సప్లై లేకపోవడం వల్లే ఇది జరుగుతుందని ఒప్పుకోవడం గమనార్హం. అయితే డిఎస్పి రైతుల వద్దకు చేరుకుని బీఆర్ఎస్ నేతలను సముదాయించి అక్కడ నుంచి పంపించి ఆందోళన విరమింప చేశారు.

# వాయువ్య భారత్‌లో 265 మి.మీ వర్షపాతం..

## 2001 తర్వాత ఇదే అధికం



న్యూఢిల్లీ: వాయువ్య భారతదేశంలో 265 మి.మీ వర్షపాతం నమోదైంది. 2001 తర్వాత ఈ నెలలో ఇదే అత్యధికమని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. 1901 తర్వాత 13వ అత్యధిక వర్షపాతమని పేర్కొంది. వర్షాకాలంలో మూడు నెలల్లో ఇప్పటివరకు ఈ ప్రాంతంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. జూన్ నెలలో 111మి.మీ వర్షపాతం, 42శాతం కంటే అధికమని, జులై నెలలో 237.4మి.మీ .. సాధారణం కంటే 13శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 197.1మి.మీ కన్నా అధికంగా 265 మి.మీ వర్షపాతం నమోదైందని, ఇది 34.5శాతం అధికమని తెలిపింది. జూన్ 1 నుండి ఆగస్టు 31 మధ్య వాయువ్య భారత్‌లో మొత్తం 614.2మి.మీ వర్షపాతం నమోదవగా, ఇది సాధారణం 484.9మి.మీ కన్నా సుమారు 27శాతం అధికం. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగానే అధిక వర్షాలు కురిసినట్లు తెలిపింది. పంజాబ్‌ను దశాబ్దకాలంగా ఎప్పుడు లేనంతగా వరదలు ముంచెత్తాయి. నదులు, కాలువలు గట్లు తెగకపోవడంతో పాటు వేల హెక్టార్ల వ్యవసాయ భూమి నీట మునిగింది. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. హిమాచల్ ప్రదేశ్‌బీ ఉత్తరాఖండ్, జమ్ములలో క్లౌడ్‌బరెస్ట్‌లు సంభవించాయి. దక్షిణ భారతదేశంలో ఆగస్టులో 250.6 మి.మీ వర్షపాతం నమోదవగా, సాధారణం కంటే 31శాతం అధికం. ఇది 2001 తర్వాత మూడవ అత్యధిక వర్షపాతం, 1901 తర్వాత ఎనిమిదవ అత్యధిక వర్షపాతం అని ఐఎండి తెలిపింది. జూన్ 1 నుండి ఆగస్ట్ 31 మధ్య ఈ ప్రాంతంలో మొత్తంగా 607.7 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 556.2మి.మీ కన్నా 9.3 శాతం లోటుగా పేర్కొంది. ఆగస్టులో దేశవ్యాప్తంగా 268.1మి.మీ వర్షపాతం నమోదు కాగా, ఇది సాధారణం కన్నా సుమారు 5శాతం అధికమని ఐఎండి వెల్లడించింది. జూన్ నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల్లో 743.1మి.మీ వర్షపాతం నమోదు కాగా, సాదారణం కన్నా సుమారు 6శాతం అధికమని పేర్కొంది.

# కాళేశ్వరంపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్



**నర్సంపేట, తెలంగాణ దిశ :** కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సం పేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో నర్సంపేట రూరల్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైన చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను తప్పుపడుతూ ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్య నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తుందన్నారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని అన్నారు. బీజేపీ,కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు. ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదని తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని, నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడన్నారు. దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియాలన్నా రు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకమని,కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదన్నారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని, బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన త్యాగాలైనా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు,క్లస్టర్ ఇంచార్జిలు కొమండ్ల గోపాల్ రెడ్డి, మోటూరి రవి, కొడారి రవి,కట్ల సుదర్శన్ రెడ్డి, భుక్య వీరన్న, వల్లల కరుణాకర్, నాయకులు బండారు రమేష్, వీరన్న,పెద్ది శ్రీనివాసరెడ్డి, జరుపల వీరన్న, తుత్తూరు రమేష్,అల్లి రవి, కాలే రాజు, చిన్న పెళ్ళి నరసింగం,పాత్కల కొమ్మాలు, దేశింగరావు,కూకట్ల రవి,ధరావత్ విజయ్, పిట్టల శ్రీనివాస్,బొజ్జ స్వామి, పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న జన్నె యుగేందర్

## చిట్యాల వాసి జాతీయస్థాయి అవార్డు తీసుకోవడంతో అభినందిస్తున్న మండల ప్రజలు



**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన జన్నె యుగేందర్ భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డును ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్పూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్, సినిమా రంగానికి చెందిన సీనియర్ హాస్యనటులు జనార్దన్ రావు (జెన్నీ) చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో జరిగిన జాతీయ సమావేశంలో ఈ అవార్డు అందుకున్నట్లు జన్నె యుగేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జన్నె యుగేందర్ మాట్లాడుతూ కళా రంగంలో విశిష్ట సేవలు అందించడం, అంటరానితనం, కుటుంబ నియంత్రణ, విద్య వైద్యం, సేంద్రియ వ్యవసాయం, నిరక్షరాస్యత, ఆడపిల్లల పైన వివక్ష,, బృహనా హత్యలు, ఆశ, ఎయిడ్స్ మొదలగు అంశాల మీద పాటలు ,నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపరిచే కళాజాత కార్యక్రమాలు చేయడం జరిగింది కరోనా సమయంలో స్వచ్ఛందంగా యుగేందర్ కళాబృందం ద్వారా కరోనా పైన అవగాహన కల్పించడం జరిగింది రవీంద్రభారతిలో నాటకాల ప్రదర్శలు షార్ట్ ఫిలిమ్స్ అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆట పాటలతో ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ రావడం కోసం తన వంతు పాత్ర పోషించడం జరిగింది అలాగే అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను, భావ జాలాన్ని,ముందుకు తీసుకుపోవ డంలో చేసిన కృషి ఎనలేనిది వివిద సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గోని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కన పర్చడం,గుర్తించి భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డును ప్రధానంచేయడం జరిగిందన్నారు ఈఅవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు మారుమూల చిట్యాల మండలం నుండి జాతీయ స్థాయి అవార్డును తీసుకోవడం పట్ల మండల ప్రజలు జన్నె యుగేందర్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు..

## ఏపూర్ పీఏసీఎస్ వద్ద భారీ క్యూలైన్



**ఆత్మకూరు, తెలంగాణ దిశ :** యూరియా కోసం అన్నదాతలకు అవస్తలు తప్పడం లేదు. బీఆర్ఎస్ హయాంలో రాజులా బతికిన రైతులకు కాంగ్రెస్ పాలనలో కష్టాలు వెంటాడుతున్నాయి. గత 25 రోజులుగా వ్యవసాయ పనులు యూరియా కోసం సొసైటీల చుట్టూ తిరుగుతు న్నారు. సూర్యాపేట జిల్లాలో ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు.. తెల్లవారు జామునే అక్కడికి చేరుకున్న రైతులు క్యూకట్టారు. పీఏసీఎస్ ఆవరణలో పెద్ద ఎత్తున వర్షం నీరు వస్తున్నప్పటికీ లైన్లలో వేచి ఉన్నారు.

# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**జయశంకర్ భూపాలపలి, తెలంగాణ దిశ:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన పెద్దబోయిన తన్వి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ పంజాగుట్ట లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా,వారికి ఆపరేషన్ కొరకు రూ.2,50,000 అవసరం ఉండగా, స్థానిక కాంగ్రెస్ నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్ లో అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని కేవలం గంట వ్యవధిలోనే ప్రభుత్వం నుండి అట్టి మొత్తం రూపాయలను మంజూరు చేయించారు. చెక్కును ఈరోజు సచివాలయంలో ఎమ్మెల్యే తన్వి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ.. ప్రైవేటు ఆసుపత్రిలో ఖరీదైన చికిత్స చేయించుకోలేని నిరుపేదలకు ఎల్ఓసీ చెక్కులు ప్రాణదానం చేస్తున్నాయన్నారు. కష్ట కాలంలో ఆదుకుంటూ, దరఖాస్తు చేసుకున్న వారికి ఎల్ఓసీతో చికిత్స సహాయం పొందుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఆపద కాలంలో తమ కుటుంబానికి అండగా ఉంటూ ఎల్ఓసీ చెక్కు రూపంలో సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు తన్వి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే పేరుతోనే దందాలు..?

**వరంగల్,, తెలంగాణ దిశ :** ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు అదే పరిస్థితి ఎదుర్కొంటున్నా రంట. ఆ ఎమ్మెల్యే చుట్టూ చేరిన అనుచరగణం తీరుతో ఆయన అభాసుపాలవుతున్నారట. ఇంతకీ ఎవరు ఎమ్మెల్యే నాగరాజుకి ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? ఆయన చుట్టూ జరుగుతున్న గూడుపుఠాణి ఏంటి..? వర్ధన్నపేటలో ఆరూరి రమేష్‌పై విజయం సాధించిన నాగరాజు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన తొలి ప్రయత్నంలోనే బలమైన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరు రమేష్‌తో తలపడి గెలిచారు. దాంతో తర్వాత చాలామంది ద్వితీయ శ్రేణి బీఆర్ఎస్ నాయకులు నాగరాజు చెంతన చేరారు. ఎన్నికల ముందు నుంచి నాగరాజు గెలుపు కోసం పని చేసిన నేతలను కాదని తామే అన్నింటా ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రాజకీయంగా తొలి అడుగులు వేస్తున్న నాగరా జును వలస నేతలు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఎమ్మెల్యే తమ మాట జవదాటడని చెప్తూ.. ఇష్టారీతిన సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయట. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు తన గ్రామంలోని సివిల్ పంచాయతీలలో తల దూర్చి ఇరువర్గాల నుండి లక్షల రూపాయల ను సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో వసూలు చేస్తున్నారట. మరోవైపు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు సైతం నిబంధనలను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలో వినిపిస్తున్నాయట. వర్ధన్నపేటలో ఓ ఎస్ఐపై కమిషనర్‌కు ఫిర్యాదు. ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ కమిషనర్ గా రిటైర్ కావడం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సంబంధాలు ఉండడంతో? తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో కొంత మంది ఎస్ఐలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారట. వర్ధన్నపేటలో ఓ ఎస్ ఐ, తన పరిధిని అతిక్రమించి స్టేషన్‌కు వచ్చిన బాధితులను బెదిరించడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పోలీస్ కమిషనర్ కి వరుస ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో కొద్ది రోజుల క్రితమే ఆ ఎస్సైపై వరంగల్ పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేశారు. పర్వతగిరి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మరో ఎస్సై అక్రమ ఇసుక రవాణాకి వంత పాడుతూ.. నెలవారి వసూళ్లు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయట. ఎమ్మెల్యే నాగరాజు తమ డిపార్ట్‌మెంట్ నుండే వచ్చారు కాబట్టి?తాము ఏం చేసినా, అడిగేవారు లేరని ప్రచారం చేసుకుంటుండడంతో బాధితులు ఎవరు ఎమ్మెల్యేకు పోలీసుల తీరుపై ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదనే టాక్ వినిస్తోంది. నాగరాజు గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అనుచరులు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండేటి శ్రీధర్ అనుచరులుగా పనిచేసిన హసన్పర్తి, పర్వతగిరి, మడికొండ మండలాలకు చెందిన కొత్తపల్లి నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే నాగరాజు అనుచరులుగా మారిపోయారు. కొండేటి శ్రీధర్ వెనకే ఉంటూ అక్రమాలకు పాల్పడి కోట్లల్లో వెనకేసుకున్న ఆ నేతలు ఐదేళ్లలో.. కొండేటి శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టారనే టాక్ నియోజకవర్గంలో ఉందట. ప్రస్తుతం ఆ నాయకులే ఇప్పుడు నాగరాజు చెంతన చేరారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు గుసగుసలాడుకుంటున్నారు. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు సెటిల్మెంట్ల దందాకు తెరలేపి, ఎమ్మెల్యేని కూడా పంచాయతీలు చేయమంటురని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పంచాయతీ సెటిల్ కావాలంటే? తాను చెప్పినన్ని డబ్బులు ముట్ట చెప్పాలని బెదిరింపులకు దిగుతున్నారట.

ఓ నాయకుడు గత ఆరు నెలల కాలం లోనే పంచాయతీ జమానత్ పేరుమీద బాధితుల వద్ద 80 లక్షలకు పైగా వసూలు చేశారట. మరో నాయకుడు, అమాయకుల ఇండ్ల స్థలాలను అసైన్డ్ భూములు అని బెదిరిస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడట. ఈ విషయంపై కొంతమంది బాధితులు స్వయంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు సైతం చేశారు. అయితే ఇలాంటి వారు ఎమ్మెల్యే సపోర్టుతోనే ఇలా బరితెగించారని గ్రామాలలో చర్చ జరుగుతుంది. అక్రమాలు ఎమ్మెల్యేకి తెలియదంటున్న కాంగ్రెస్ శ్రేణులు. నియోజకవర్గ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న సెటిల్మెంట్లు, ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి రావట్లేదని.. బాధితులు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వస్తే, ఆ నాయకులను పార్టీలోంచి వెళ్లగొడ తారని కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నారు. కానీ, తన పేరు బదనాం చేస్తున్న నాయకుల గురించి ఎమ్మెల్యే నాగరాజుకు చెప్పేందుకు మాత్రం నాయకులు ససేమిరా అంటున్నారట. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి రాకపోవడంతోనే కొంతమంది జాదూగాళ్లు గ్రామాలలో రెచ్చిపోతున్నారని సీనియర్ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. తొలిసారి ఎమ్మెల్యే కావడంతోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని తన అనుచరులుగా చేర్చుకోవాలో తెలియక ఎమ్మెల్యే సతమతమవుతున్నారని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ఇదే అదనుగా కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు, అధికారులు తమ ఇష్టా రీతిన ప్రవర్తిస్తూ.. ఎమ్మెల్యే నాగరాజు పేరును డీ-ఫేం చేస్తున్నారని అంటున్నారు. ఆ క్రమంలో ఇటీవల ఓ నాయకుని అక్రమ వసూళ్ల దందాపై బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో? అతనిని దూరం పెట్టినట్లుగా తెలుస్తోంది. జనహిత పాదయాత్ర కార్యక్రమానికి సైతం ఆ నాయకుని దూరంగా పెట్టారట. ఈ ఘటనతో నియోజకవర్గంలోని గ్రామాలలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లట్లేదని అందుకే కొంతమంది నేతలు గ్రామాలపై పడి దోచుకుంటున్నారని తాజాగా చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా నియోజకవర్గ ప్రజలకు ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే తన చుట్టూ ఉన్న నాయకుల వ్యవహార శైలిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. లేకుంటే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఎమ్మెల్యే పేరుని బదనాం చేసి, ఆయన పొలిటికల్ కెరీర్ ని డామేజ్ చేస్తారని రాజకీయ విశ్లేషకులు సలహాలిస్తున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం..


## జమ్మికుంట మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్..



**జమ్మికుంట, తెలంగాణ దిశ :** హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో జమ్మికుం టకుచెందిన మాజీ కౌన్సిలర్‌కాంగ్రెస్ నాయకులు శ్రీపతి నరేష్, ఇటీవలేతిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకుని తెలం గాణరాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి ప్రభా కర్ గౌడ్‌ను మర్యాద పూర్వంగా కలిసి తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ లడ్డు శాలువాను, వారికి ఇచ్చారు...

# అమెరికాకు తగ్గిన భారతీయులు..

## 2001 తర్వాత ఇదే తొలిసారి ట్రంప్ సర్కారు నిర్ణయాలే కారణం



వాషింగ్టన్ : అమెరికాలో పర్యటించే భారతీయ సందర్శకుల సంఖ్య తగ్గింది. ఏటా జూన్‌లో అమెరికాకు భారతీయ సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. నిరుడు జూన్‌లో 2.3 లక్షల మంది వెళ్లగా, ఈ ఏడాది జూన్‌లో 2.1 లక్షల మంది వెళ్లారు. అంటే, 8 శాతం తగ్గుదల నమోదైంది. ఈ స్థాయిలో తగ్గుదల నమోదు కావడం ఈ మిలీనియంలో ఇదే తొలిసారి. నిరుడు జూలైలో కన్నా ఈ ఏడాది జూలైలో 5.5 శాతం తగ్గుదల కనిపించింది. ఈ వివరాలను అమెరికా వాణిజ్య శాఖకు చెందిన నేషనల్ ట్రావెల్ అండ్ టూరిజం ఆఫీస్ వెల్లడించింది. మొత్తం మీద చూసినపుడు, కొన్ని నెలల నుంచి అమెరికాకు ఇతర దేశాల నుంచి వెళ్లే సందర్శకులు తగ్గిపోతున్నారు. నిరుడు జూన్‌తో పోల్చుకుంటే, ఈ ఏడాది జూన్‌లో 6.2 శాతం తగ్గిపోయారు. నిరుడు మే నెలలో కన్నా ఈ ఏడాది మే నెలలో 7 శాతం మంది, నిరుడు మార్చితో పోల్చినపుడు ఈ ఏడాది మార్చిలో 8 శాతం మంది, నిరుడు ఫిబ్రవరిలో కన్నా ఈ ఏడాది ఫిబ్రవరిలో 1.9 శాతం మంది అమెరికాకు విదేశీ పర్యాటకులు తగ్గిపోయారు. నిరుడు జనవరితో పోల్చినపుడు ఈ ఏడాది జనవరిలో 4.7 శాతం పెరుగుదల కనిపించింది. నిరుడు ఏప్రిల్‌లో కన్నా ఈ ఏప్రిల్‌లో 1.3 శాతం మంది పెరిగారు.

అమెరికన్ వీసా మరింత భారం: భారత దేశం నుంచి అమెరికాకు వెళ్లే ప్రయాణికులు అక్టోబరు 1 నుంచి వీసా ఇంటెగ్రిటీ రుసుముగా 250 డాలర్లు (సుమారు రూ.22,000)ను చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం వీసా ధర 442 డాలర్లు (సుమారు రూ.38,974) అవుతుంది. ఈ అదనపు భారాన్ని మెక్సికో, అర్జంటైనా, భారత్, బ్రెజిల్, చైనా వంటి నాన్ వీసా వెయివర్ దేశాల నుంచి వెళ్లే ప్రయాణికులు భరించవలసి ఉంటుంది.

హెచ్-1బీ, ఎఫ్-1 వీసాలకు వ్యక్తిగత ఇంటర్వ్యూలు తప్పనిసరి: ఇంటర్వ్యూ వెయివర్ లిస్ట్‌ను అమెరికా సవరించింది. దీంతో నాన్ ఇమిగ్రెంట్స్ సెప్టెంబరు నుంచి తప్పనిసరిగా వ్యక్తిగతంగా ఇమిగ్రేషన్ ఇంటర్వ్యూలకు హాజరుకావలసి ఉంటుంది.

వయసు పద్నాలుగేళ్ల లోపు, 79 ఏళ్లు పైబడిన దరఖాస్తుదారుల్లో అత్యధికులు ఇకపైన వ్యక్తిగతంగా ఇంటర్వ్యూకు హాజరుకావలసిందే. వీరికి ఇప్పటి వరకు మినహాయింపు ఉండేది. అయితే, వీసా వెయివర్ లిస్ట్‌లో ఉన్నవారు వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరుకానవసరం లేదు. కొన్ని రకాల బీ1/బీ2 వీసాహోల్డర్స్ మాత్రమే ఇంటర్వ్యూ వెయివర్ బెనిఫిట్‌కు అర్హులు.

# ఆస్ట్రేలియాలో భారత వ్యతిరేక నిరసనలు!



## వందేండ్లలో వచ్చిన గ్రీకులు, ఇటాలియన్ల కంటే ఐదేండ్లలో వచ్చిన భారతీయులే ఎక్కువని ఆరోపణ ప్రతిగా శరణార్థుల రక్షణ సంఘం ర్యాలీ

కాన్‌బెర్రా : ఆస్ట్రేలియాలో వలసదారులకు వ్యతిరేకంగా, ముఖ్యంగా భారతీయులకు వ్యతిరేకంగా ఆదివారం దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి. 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' పేరుతో నిర్వహించిన ఆందోళనలో నిరసనకారులు ప్రధానంగా భారతీయులను లక్ష్యంగా చేసుకున్నారు. దేశ సాంస్కృతిక నిర్మాణానికి వారు ముప్పుగా మారారని ఆరోపించారు. పెద్దయెత్తున ఉన్న వలసవాదులకు వ్యతిరేకంగా దేశ రాజధాని సిడ్నీ సహా ప్రధాన నగరాలు, పట్టణాలలో ఆందోళన నిర్వహించారు. 5 నుంచి 8 వేల మంది ఆస్ట్రేలియా జాతీయ జెండాలు ధరించి సిడ్నీలో జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. 100 ఏండ్లలో వచ్చిన గ్రీకులు, ఇటాలియన్ల కంటే, ఐదేండ్లలో వచ్చిన భారతీయుల సంఖ్య ఎక్కువగా ఉందని వారు ఆరోపించారు. ఆ ర్యాలీ లక్ష్యం గురించి ఆందోళనకారుల గ్రూప్ వెబ్‌సైట్‌లో వివరించింది. ప్రధాన స్రవంతి రాజకీయ నాయకులు ఎప్పటికీ చేయలేనిది సాధించడం, సామూహిక వలసలను అంతం చేయాలని డిమాండ్ చేయడం తమ ర్యాలీ లక్ష్యం అని నిరసన బృందం శనివారం ఎక్స్‌లో పేర్కొంది. కాగా, నిరసనకారుల ఆందోళనకు ప్రతిగా శరణార్థుల హక్కుల రక్షణ సంఘం పేరుతో కొందరు ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా తీవ్రవాద ఎజెండాను వారు తీవ్రంగా నిరసించారు. వారి చర్య అసహ్యం, కోపాన్ని కలిగిస్తున్నదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, ఈ నిరసన ప్రదర్శనలను తాము వ్యతిరేకిస్తున్నట్టు కార్మిక శాఖ మంత్రి ముర్రే వాట్ తెలిపారు. వీటిని నియో-నాజీ సంస్థలు నిర్వహించిన, ప్రోత్సహించిన ఉద్యమమని ఆయన వ్యాఖ్యానించారు. విద్వేషాన్ని వ్యాప్తి చేసే, సమాజాన్ని విభజించే ఇలాంటి ఆందోళనలను తాము ప్రోత్సహించబోమని స్పష్టం చేశారు.

# తలనొప్పిగా మారిన యూరియా..?!

**హైదరాబాద్,, తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు యూరియా చుట్టూ తిరుగుతున్నాయి. యూరియా సరైన స్థాయిలో సరఫరా కాకపోవడంతో తెలంగాణ రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రం డిమాండ్ కు తగ్గట్టుగా యూరియా సప్లై చేయకపోవడంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. వాస్తవానికి యూరియా సరఫరా చేయడం లేదని బిజెపి పార్లమెంట్ సభ్యుడు చెప్పినప్పటికీ.. గులాబీ పార్టీ మీడియా రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తోంది. తన అనుకూల సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఇవేవీ తెలియని రైతులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని చెప్పుకుంటున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో యూరియా కొరతను సాకుగా మార్చుకొని.. ఎన్నికల్లో లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి చూస్తోంది. ఇదే అదునుగా ఎరువు కష్టాలకు కారణం రేవంత్ ప్రభుత్వం అని ప్రొజెక్ట్ చేస్తోంది. దానికి తగ్గట్టుగానే కొంతమంది రైతులతో నెగిటివ్ కామెంట్స్ చేయించి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నది.. దురదృష్టవషత్తు ఇలాంటి



ప్రచారానికి అడ్డుకట్ట వేసి.. గట్టి కౌంటర్లు ఇవ్వాల్సిన అధికార పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండిపోయింది. భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఎండ కట్టడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలం అవుతూనే ఉంది. ఆ పార్టీ సోషల్ మీడియా ఎప్పటికీ మేల్కొంటుంది.. ఎప్పుడు గట్టి కౌంటర్లు ఇస్తుందో అంతు పట్టకుండా ఉంది. స్థానిక ఎన్నికల ముందు రైతులు పడుతున్న యూరియా కష్టాలు అధికార పార్టీకి ప్రతిబంధకంగా మారుతాయి అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే రైతులకు యూరియా సప్లై చేసింది ఎవరనేది తెలియదు. పైగా తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు పెరిగిపోయిన నేపథ్యంలో యూరియా కు విపరీతమైన డిమాండ్ ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కేంద్రం కావలసిన స్థాయిలో యూరియా సప్లై చేయడం లేదని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే కేవలం తెలంగాణలో మాత్రమే కాదని.. దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉందని బిజెపి నాయకులు అంటున్నారు.

అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల యూరియా కొరత నెలకొందని.. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని బిజెపి నాయకులు అంటున్నారు.. అయితే రైతులు మాత్రం యూరియా కోసం ఎదురుచూసి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి.. కావలసిన ఎరువులను తెలంగాణకు తీసుకొస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది ఉండదు. ఒకవేళ ఇదే తీరు కొనసాగిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిభంధకం తప్పదు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే కంటే ముందు రేవంత్ ఈ సమస్యను పరిష్కరిస్తే సరిపోతుంది

# అగాథంలోకి రూపాయి

## డాలర్‌తో 61 పైసలు పతనం 88.19 ఆల్‌టైం కనిష్ట స్థాయికి చేరిక



ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి వెలవెలపోతోంది. ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 88 స్థాయిని దాటింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లకు తోడు, విదేశీ నిధుల బయటకు తరలిపోవడం, నెలాఖరు కావడంతో దిగుమతిదారులు డాలర్ల కొనుగోళ్లకు మొగ్గు చూపడం తదితర పరిణామాలు రూపాయి విలువను అగథంలోకి పడేశాయి. ఈ నేపథ్యంలోనే శుక్రవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 61 పైసలు పతనమై 88.19కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 87.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.33 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం ఫిబ్రవరి 10న ఇంట్రాడేలో 87.95 వద్ద నమోదయ్యింది. ఆగస్టు 5న 87.88 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత భారీ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరగనుంది. అంతిమంగా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరగనుంది. "అమెరికా విధించిన భారీ సుంకాలు భారత వాణిజ్య లోటును పెంచుతాయని ఆందోళన కలిగిస్తున్నాయి. దెబ్బతిన్న దేశీయ మార్కెట్లు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు రూపాయిపై ఒత్తిడిని పెంచుతున్నాయి." అని మిరే అసెట్ షేర్‌ఖాన్‌లోని కరెన్సీ అండ్ కమాడిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ అనుజ్ చౌధరి పేర్కొన్నారు.

# బురద రాజకీయం షురూ!

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా క్లౌడ్ బరస్ట్ జరిగింది. మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాలు బాగా ఎఫెక్ట్ అయ్యాయి. అయితే నేతలు వరదలోనూ రాజకీయాలను వెతుక్కుంటున్నారు. ప్రభుత్వ వైఫల్యమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలు రాజకీయ పరమైనవేనని చెప్పాలి. ఎందుకంటే ప్రకృతి వైపరీత్యాలను ఎవరూ అడ్డుకోలేరు. అందులోనూ జలప్రళయాన్ని ఎవరూ ఆపలేరు. అధికారంలో కాంగ్రెస్ ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ ఉన్నప్పటికీ సహాయక చర్యలు చేపట్టాలంటే అందుకు అనువైన పరిస్థితులుండాలి. రాజకీయ నేతలు ఎవరూ సహాయక చర్యల్లో పాల్గొనరు. వాళ్లు కేవలం ఆదేశాలు జారీ చేయడం మాత్రమే.. కానీ వరదల్లో చిక్కుకుపోయిన వారిని సురక్షితమైన ప్రాంతాలకు చేర్చేది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మాత్రమేనని గుర్తుంచుకోవాలి. కానీ అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగకు ండానే మెరుపు వరదలు వెళ్లిపోయాయి. అయితే భారీగా పంట నష్టం జరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంఒడిశా వద్ద తీరం దాటడంతో కొంత ఊపిరిపీల్చుకున్నట్లయింది. జాతీయ రహ దారులే కొట్టుకుపోయాయి. రైల్వే ట్రాక్ కూడా దెబ్బతినింది. ఇటు వంటి పరిస్థితుల్లో రాజకీయాలు మానుకుని బాధితులకు అవసరమైన మేరకు సాయం అందించాల్సిన పరిస్థితుల్లో పార్టీ నేతల రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు ఏవగింపును కలిగిస్తున్నాయంటున్నారు. .. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ గోదావరి ఉప్పొంగి భద్రాచలం నీటమునిగింది. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కూడా చాలా ఆస్తి నష్టం, పంట నష్టం జరిగింది. నాడు కూడా రాజకీయ నేతలు, మంత్రులు, ముఖ్యమంత్రులు వరద తగ్గిన తర్వాత మాత్రమే ఆ ప్రాంతాల్లో పర్యటించగలిగారు. వారికి భరోసా ఇవ్వగలిగారు. ఇప్పుడైనా జరిగిన పంట నష్టం అంచనా వేసిన తర్వాత రైతులందరికీ సాయం చేయాలని, నష్ట పరిహారం అందించాలని విపక్షాలు కోరడంలో తప్పులేదు. అంతేకాని భారీ వర్షం కురుస్తున్న సమయంలోనే ప్రభుత్వ వైఫల్యం అంటూ ఎక్స్ లో పోస్టులు పెట్టడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార, విపక్ష పార్టీలు వరదలపై రాజకీయ విమర్శలు మానుకుని బాధితులకు తక్షణ సాయం అందించడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

# ఆర్ జి 3 లో 88 శాతం బొగ్గు ఉత్పత్తి

## ఆర్.జి-3 జి.యం సుధాకర్ రావు



**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ పరిధిలో 88% బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జి ఎం సుధాకర్ రావు తెలిపారు. ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఆగస్టు నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.87 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 17.90 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 188 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.23 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఆగస్టు నెలలోఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,1.66 లక్షల టన్నులు అనగా 69శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.21 లక్షల టన్నులు అనగా 111 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగింద న్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయు తంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షకాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# 'ట్రంప్' భారాలతో ఆక్వా కుదేలు



## - ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టం

అమలాపురం : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వేసిన ఎగుమతి సుంకాలతో ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం పడింది. గతంలో మూడు శాతం ఉన్న సుంకం ఉండేది. ఆగస్టు ఒకటి నుంచి 25 శాతం, ఆగస్టు 27 నుంచి 50 శాతం పెరిగింది. దీంతో, వ్యాపారులు ధర తగ్గించేయడంతో ఆక్వా రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రస్తుతం తగ్గిన ధరల నేపథ్యంలో ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టపోయారు. 50 శాతం సుంకం అమలులోకి వచ్చాక నాలుగు రోజుల్లోనే 30 కౌంట్‌పై రూ.60, వంద కౌంట్‌పై రూ.50 ధర పడిపోయింది. 40, 50, 60, 70, 80, 90 కౌంట్లపై రూ.20 ధర తగ్గింది. ధర మరింత తగ్గితే నష్టం తీవ్రంగా నష్టపోతామని ఆక్వా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అధికారికంగా 60 వేల ఎకరాల్లో, అనధికారికంగా 20 వేల ఎకరాల్లో మొత్తంగా 80 వేల ఎకరాల్లో ఆక్వా సాగవుతోంది. ఆక్వా చెరువులకు అనుసంధానంగా సముద్ర తీర ప్రాంతంలో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, హేచరీలు, కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయి. వీటన్నింటిపైనా ట్రంపు సుంకాల భారం కనిపిస్తోంది. జిల్లా నుంచి ఎక్కువగా అమెరికా, చైనాలకు రొయ్యల ఎగుమతులు జరుగుతున్నాయి. ఇందులో 60 శాతం వరకూ అమెరికాకే ఎగుమతి అవుతున్నాయి. 30 శాతం చైనాకు, మిగిలిన 10 శాతం ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నట్లు వ్యాపారులు చెప్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఏటా మూడు లక్షల టన్నుల నుంచి నాలుగు లక్షల టన్నుల వరకూ రొయ్యల ఎగుమతి జరుగుతున్నాయి.


సన్న, చిన్నకారు రైతులకు రూ.2 లక్షల వరకూ నష్టం: ట్రంప్ సుంకాల పేరుతో వ్యాపారులు రొయ్యల ధరలను (అన్ని రకాల కౌంట్‌లకు సంబంధించి) రూ.30 నుంచి రూ.60 తగ్గించేశారు. దీనివల్ల రైతులకు ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టం వాటిల్లుతోంది. జిల్లాలో కనిష్టంగా మూడు ఎకరాల నుంచి ఆక్వా సాగు చేస్తున్నారు. ఐదెకరాలలోపు పండించే రైతులు, కౌలు రైతులే ఎక్కువగా ఉన్నారు. పెరిగిన ఎగుమతి సుంకాల నేపథ్యంలో ప్రస్తుతం వీరు రూ.1.20 లక్షల నుంచి రూ.2 లక్షల వరకూ నష్టపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే తాము ఆక్వా సాగు చేయలేమని వారు చెబుతున్నారు. అమెరికాకు ప్రధానంగా 30 కౌంటు రొయ్యలను మాత్రమే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. ఎగుమతికి పనికి రాని వంద కౌంట్ రొయ్య ధర కూడా వ్యాపారులు తగ్గించేశారని రైతులు వాపోతున్నారు. నెల క్రితం వంద కౌంట్ కేజీ ధర రూ.260 ఉండగా, ప్రస్తుతం రూ.200కే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఎకరాలో రొయ్యల సాగుకు రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ ఖర్చు అవుతోందని, ప్రసుత్త పరిస్థితుల్లో చేతికి రూ.5 లక్షలు రావడం కూడా గగనంగానే ఉందని వాపోతున్నారు.

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !



ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణం లోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవించాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్ధరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విద్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

## ప్రపంచ కొబ్బరి దినోత్సవం




కొబ్బరికాయల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. పోషకాలతో కూడిన ఆహారాన్ని, పానీయాన్ని అందిచడంతోపాటు ఆరోగ్యాన్ని కలిగిస్తున్న కొబ్బరికాయ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచ కొబ్బరి దినోత్సవం 2009 సంవత్సరంలో ప్రారంభమైంది. కొబ్బరి ఉత్పత్తులను మరింత పెంచి, దాని ప్రాధాన్యాన్ని తెలపడంకోసం ఇండోనేషియా రాజధాని జకార్తాలో ది ఏషియా- పసిఫిక్ కొకోనట్ కమ్యూనిటి (ఎపిసిసి) అనే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటయింది. ఆరోజుఆసియా, పసిఫిక్ దేశాల ప్రతినిధులు సమావేశమై ప్రపంచవ్యాప్తంగా కొబ్బరి పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో భాగంగా కొబ్బరి అభివృద్ధి కోసం అనేక తీర్మానాలు చేశారు.

అందుకు గుర్తుగా సెప్టెంబరు 2ను అంతర్జాతీయ కొబ్బరి దినోత్సవంగా ప్రకటించి, ప్రతి సంవత్సం వేడుకలు జరుపుకుంటున్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కొబ్బరి అభివృద్ధి కార్యకలాపాలనుప్రోత్సహించడానికి, సమన్వయం చేయడానికి ది ఏషియా -పసిఫిక్‌కొకోనట్ కమ్యూనిటిలో 18సభ్య దేశాలు ఉన్నాయి. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, ఎగ్జిబిషన్లు నిర్వహించబడుతాయి. ఈ రోజున కొబ్బరికాయలను పగులగొడతారు. కొబ్బరితో చేసిన వంటకాలతో, కొబ్బరి నీళ్ళతో విందులు జరుపుకుంటారు.

## రేపటికి వాయిదా పడ్డ ఎస్జిఎఫ్ మంథని జోనల్ స్థాయి క్రీడా పోటీలు

మంథని, తెలంగాణ దిశ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుండి మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగాల్సిన మంథని జోనల్ స్థాయి క్రీడా పోటీలను భారీ వర్షాల కారణంగా వాయిదా వేశామని మంథని మండల విద్యాధికారి, స్జిఎఫ్ జోన్ అధ్యక్షురాలు దాసరి లక్ష్మి, మంథని జోన్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ లు తెలిపారు.

కబడ్డీ, ఖో-ఖో మరియు వాలీబాల్ మంథని జోనల్ స్థాయి ఆటలు మరియు క్రీడలు నిర్వహిస్తామని వారు తెలిపారు. మంథని జోనల్ స్థాయిలోని వ్యాయామ ఉపాధ్యాయులు సవరించిన తేదీని గమనించాలని వారు కోరారు.

## నగర గోవులకు ఆరోగ్య రక్షణ లేదా?

**నిర్లక్ష్యంగా వహిస్తున్న మున్సిపల్, వెటర్నరీ అధికారులు.!**

**తక్షణమే స్పందించాలని బి ఎస్ సి పి**

**జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ డిమాండ్**




**రామగుండం, తెలంగాణ దిశ :** రామగుండం నగరపాలక పరిధిలో గోవుల కు ఎలాంటి రక్షణ లేకుండా నిర్వీర్యమైన పరిస్థితులతో ప్రజలు చలించిపోతున్నారు. నగరంలో రోడ్లపై సరైన ఆరోగ్య రక్షణ లేకుండా గోవులు తీవ్ర రోగాల బారిన పడి ఇప్పటికే పదుల సంఖ్యలో గోవులు మృతి చెందాయని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. నగరంలో రోడ్లపై అన్యాక్రాంతంగా గోవులు విగతాజీవులై తీవ్ర అనారోగ్య పాలై ఉంటున్నాయని వెటర్నటి అధికారులు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నా పట్టించుకోవడంలేదన్నారు. మున్సిపల్ అధికారులు కూడా గోవుల ఆరోగ్యం రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత బంజరు దొడ్డికి తరలించాలని గో సంరక్షక కమిటీ వారు కూడా స్పందించాలని వెంటనే అధికారులు చర్యలు చేపట్టి గోవులను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు.

# చెన్నై.. హైదరాబాద్.. బెంగళూరు ఇక 2 అవర్స్..

## అమరావతి నుంచి కొత్త లైన్లు

**విజయవాడ, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్ అమరావతిని చేరుకుంటూ, సీఆర్డీయే మీదుగా వెళ్తుంది. ఇదే విధంగా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్లే హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండు రైలు మార్గాల నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్లు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయి. ఈ రెండు కారిడార్లు ప్రారంభంలో హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల వరకూ ఒకే మార్గంలో వెళ్తాయి. అనంతరం, చెన్నై, బెంగళూరు వైపుగా విడిపోయే వేర్వేరు మార్గాలుగా సాగుతాయి. హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కి.మీ, 749.5 కి.మీ, 744.57 కి.మీలతో 3 ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. వీటిలో అతి తక్కువ దూరమైన 744.5 కి.మీ. మార్గాన్ని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్‌లో తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్‌లో 8, తమిళనాడులో



1 స్టేషన్ నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ ఉన్నాయి.ఈ మార్గం హైదరాబాద్‌లో ప్రారంభమై అటు నుంచి శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా అఖీఆం ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుంచి గుంటూరు వైపు సాగుతుంది. గుంటూరు తర్వాత చీరాల వైపు వెళ్తూ, విజయవాడ - చెన్నై రైల్వే లైన్‌కు సమాంతరంగా చెన్నై వరకు వెళ్లేలా కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా ఏపీలో 448.11 కి.మీ, తరువాత తెలంగాణలో 236.48 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ మేర రైలు మార్గం ఉండనుంది.ఈ కారిడార్‌ను తిరుపతి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ప్రాథమికంగా చర్చ జరిగింది. గూడూరు నుంచి తిరుపతి మీదుగా మారిస్తే, కారిడార్ పొడవు అదనంగా 53.5 కి.మీ దూరం పెరుగుతుంది. ఈ మార్పుతో నాయుడుపేట, తడ స్టేషన్లు మార్గంలో ఉండకపోవచ్చు. మొత్తం హైస్పీడ్ ట్రాక్ నిర్మాణంలో డబుల్ ట్రాక్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ వరకు ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది. హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి మూడు ప్రతిపాదిత మార్గాలు 621.8 కి.మీ, 576.6 కి.మీ, 558.2 కి.మీలను పరిశీలించారు. వీటిలో 576.6 కి.మీ మార్గం అత్యుత్తమంగా భావించి ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ మార్గం ప్రస్తుత హైదరాబాద్- బెంగళూరు హైవేకి చాలావరకు సమాంతరంగా ఉంటుంది. ఈ కారిడార్‌లో తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం ఉన్నాయి. ఈ మార్గంలో తెలంగాణలో 218.5 కి.మీ, ఏపీలో 263.3 కి.మీ, కర్ణాటకలో 94.80 కి.మీ మేర రైలు మార్గం ఉంటుంది. డబుల్ లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,363 కి.మీ మేర ట్రాక్ నిర్మించనున్నట్లు ఎలైన్‌మెంట్‌లో పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల నేపథ్యంలో దుద్దేబండ వద్ద ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. హైదరాబాద్- అమరావతి- చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్, హైదరాబాద్- బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తవడంతో పాటు బెంగళూరు- చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు కనుక అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి.. అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి ఏర్పాటు అవుతుంది. తద్వారా ఈ నగరాల మధ్య ప్రయాణం గంట నుంచి రెండు గంటల్లోనే పూర్తవుతుంది.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత పరికరాల కోసం వైకల్య నిర్ధారణ శిబిరం

**మంథని, తెలంగాణ దిశ :**మంథని మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో మరియు సమగ్ర శిక్ష పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత పరికరాల కోసం వైకల్య నిర్ధారణ శిబిరాన్ని బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల అమర్ చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. మంథని మండలంలోని 18 సంవత్సరాల లోపు దివ్యంగా విద్యార్థులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆమే కోరారు. ఇతర వివరాలకు విలీన విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ మరియు సౌజన్య ను ఈ నెంబర్లలో 99486 75249 , 944 1090 692 సంప్రదించాలన్నారు. ఈ శిబిరానికి వచ్చే విద్యార్థులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్,ఆదాయ ధ్రువీకరణ పత్రము మరియు రేషన్ కార్డు వెంట తీసుకెళ్లాలని కోరారు.

## బిజెపి నాయకుడు తోట సాగర్ కు అనారోగ్యం

**పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, తెలంగాణ దిశ :** బిజెపి నాయకుడు,ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ మైల్డ్ హార్ట్ స్ట్రోక్ తో అనారో గ్య బారిన పడ్డారు. కరీంనగర్ లోని మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవసరమైన వైద్య పరీక్షలను చేపట్టి తోట సాగర్ కు స్టంట్ వేశారు. తోట సాగర్ అనారోగ్య విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్లో మాట్లాడిఆందోళనచెందవద్దని ,ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్ కు కల్పించారు. . ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో బండి సంజయ్ కుమార్ మాట్లాడి తోట సాగర్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# నిద్రమత్తులో పీసీబీ..?

**మెదక్, తెలంగాణ దిశ :**పరిశ్రమ నుండి వెలువడే ధూళి, బూడిద గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. నిబంధనల మేరకు పరిశ్రమలు ఎలాంటి కాలుష్యాన్ని వెదజల్లకుం డా చర్యలు చేపట్టాలి. కానీ ఇక్కడ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారు. దీంతో పరిశ్రమ యాజమాన్యం ఇష్టారీతిగాకా లుష్యా న్ని వెదజల్లుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గుమ్మడిదల మం డలంలోని మంబాపూర్ గ్రామంలో తిరుమల పేపర్ పరిశ్రమ నుండి వస్తున్న నల్లటి బూడిద ప్రజల ప్రాణాలకు ప్రమాదగా మారింది. వర్షం పడితే చాలు ఈ బూడిద నీటిలో కలిసి పోయి పంట పొలాలు నష్టపోతున్నామని గ్రామస్తులు, రైతులు వాపో తున్నారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న ధూళి, పొగల వల్ల పక్కనే ఉన్న పంట పొలాలు నాశనం అవుతుండగా పశువులు కూ డా అనారోగ్యానికి గురవుతున్నాయి.చిన్నపాటి వర్షం కురిసినా పరిశ్రమ నుంచి వచ్చే రసాయన బూడిద వర్షపు నీటితో కలసి పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. దీంతో పం టలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. పటేల్ చెరువులోకి కూడా బూడిద కలిసిపోవడం వల్ల చెరువు నీటిని తాగే పశువులు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రాత్రింబవళ్లు పరిశ్రమ నుంచి వచ్చే బూడిద కారణంగా ఇంటి బయట ఉన్న నీళ్ల డ్రమ్ములు, బట్టలు నల్లగా మారుతున్నాయని తెలిపారు. పిల్లలు, వృద్ధులు దగ్గు, దమ్ము,ఊపిరితిత్తుల సమస్యలతో బా ధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు కాలుష్య నియంత్రణ అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మంబాపూర్లో ఉన్న తిరుమల పేపర్ పరిశ్రమ నుండి కాలుష్యభరితమైన బూడిద విపరీతంగా రావడంతో తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. పరిశ్రమ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ కనీసం తనఖీలు కూడా చేయడం లేదని వాపోయారు. పరిశ్రమ నుండి వెదజల్లే ఇప్పటికైనా పరిశ్రమపై తక్షణ చర్యలు తీసుకో వాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# వైసీపీ ఉక్కు రాజకీయం




**విశాఖపట్టణం, తెలంగాణ దిశ :**ఏ రాష్ట్రంలోనైనా సరే ప్రతిపక్షాలు బలపడేది ప్రజా ఉద్యమాల ద్వారానే. ఇది చాలాసార్లు రుజువైన విషయం. ఏపీలో 2024 తర్వాత విపక్షాలకు కలిసివచ్చిన అలాంటి అంశాలు చాలా తక్కువ. చేసిన కొద్దిపాటి ఉద్యమాలు నిరసనలు రాష్ట్రం మొత్తాన్ని కదిలించే అంశాలు కావు. కొన్ని ముఖ్యమైన అంశాలు అలాంటివి దొరికినా వాటిని విపక్షాలు సరిగ్గా వాడుకోలేదనే చెప్పాలి. అలాంటి వాటిలో రాయలసీమ మామిడి రైతుల ఆందోళన, నెల్లూరు జిల్లా కర్రేడులో భూములు కోల్పోతున్న గ్రామస్తుల నిరసన, పెరిగిపోయిన విద్యుత్ బిల్లుల అంశాల వంటివి ముఖ్యం. ఇలాంటి ముఖ్యమైన అంశాలపై ఇంతవరకు విపక్షాలు కలిసికట్టుగా ముందుకు దిగిన ఉద్యమాలు లేనే లేవు. పోనీ ప్రధాన విపక్షాలుగా భావించే పార్టీలు ఒంటరిగానన్నా ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో ఉద్యమానికి దిగాయా అంటే అదీ లేదు. అలాంటి తరుణంలో ప్రధాన విపక్షం వైసీపీకి ఒక ముఖ్యమైన ఆయుధంలా మారే ఛాన్స్ " విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ " అంశం ద్వారా వస్తోంది.'ఆంధ్రుల హక్కు -విశాఖ ఉక్కు' నినాదంతో ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు ప్రైవేటుపరం కాబోతున్న సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ఒకపక్క స్టీల్ ప్లాంట్‌ని ఆదుకుంటామని చెబుతున్న కేంద్రం మరోవైపు "పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి" గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని చెబుతోంది. దీంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కార్మికులలతోపాటు సగటు తెలుగువాడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అయిపోతుందన్న నమ్మకానికి దగ్గరవుతున్నారు. ప్రతి నెల వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో పాటు తాజాగా 32విభాగాలను ప్రైవేట్‌పరం చేశారంటూ వస్తున్న వార్తలు ఏళ్ల తరబడి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగుల నమ్మకంపై దెబ్బకొడుతున్నాయి. అయితే ప్రైవేటు పరం కాకుండా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి అనేది వాస్తవం అని వామపక్ష నేతలు చెప్తున్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికి బలం సరిపోవడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమించడానికి విపక్ష వైసిపికి ఇది అద్భుతమైన అవకాశమని ఎనలిస్టులు చెప్తున్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వారు చెప్పినట్టుగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం నెమ్మదించింది. ప్రవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోకపోయినప్పటికీ దానిపై ముందుకు కూడా వెళ్లలేదు. కాబట్టి ఐదేళ్లు స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం అనే క్లయిమ్ వైసిపి నేతలు చేసుకుంటున్నారు. ఇప్పుడు దాన్ని ఆధారంగా చేసుకుని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులతో కలిసి ఉద్యమించే అవకాశం వైసీపీకి ఉంది. నిజంగా అలా చేస్తే ప్రజల్లో పార్టీ ఇమేజ్ కూడా పెరుగుతోంది. కానీ రాష్ట్రంలో తన ప్రత్యర్థులతో కలిసి ఉన్న బిజెపికి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కేంద్రంలో మద్దతిచ్చిన వింత పరిస్థితి వైసిపిది. చంద్రబాబు, పవన్ పై ఒంటికాలిపై లేచే జగన్మోహన్ రెడ్డి బీజేపీపై అంతే తీవ్రంగా ఈ అంశంపై పోరాడగల ధైర్యం చేస్తారా అనేది రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఈ మూడు ప్రస్తుతం ఆంధ్రుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్నవి. అమరావతిపై వైసీపీ ఇప్పటికీ అస్పష్టమైన స్టాండ్ తోటే ఉంది . పోలవరం నిర్మాణాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్లు వెనక తీసుకుపోయిందంటూ టిడిపి పదే పదే ఆరోపణలు చేస్తున్నా దానికి సరైన కౌంటర్ వైసీపీ నుంచి రావడం లేదు. ఇక వారికి మిగి లింది వైజాగ్ స్టీల్ ప్లాంట్. కూటమి నేతల అస్పష్ట ప్రకటనల మధ్య స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం విపక్షాలు ఉద్యమిస్తే కచ్చితంగా ప్రజలు మద్దతు వారికి ఉంటుంది.

# రామాయం పట్నం దిశ తిరిగినట్టే

**ఒంగోలు, తెలంగాణ దిశ :** దేశంలో ఇంధన డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారీ ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో ఒక అత్యాధునిక చమురు రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వ రంగ సంస్థ యోచిస్తోంది. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం పరిశీలిస్తోంది.ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగదారు దేశం మనదే. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్ 2.5 మిలియన్ బ్యారెల్స్ పెరుగుతుందని అంచనా వేయగా, అందులో కేవలం భారత్‌లోనే రోజుకు 1 మిలియన్ బ్యారెల్స్ డిమాండ్ పెరగనుందని బీపీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ఖన్నా జరిగిన సంస్థ వార్షిక వాటాదారుల సమావేశంలో తెలిపారు.ఈ భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే బీపీసీఎల్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. "భారత్ వృద్ధి సామర్థ్యాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో కొత్త రిఫైనరీ- కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని బీపీసీఎల్ ఆలోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్ పూర్వ కార్యకలాపాలు ఇప్పటికే కొనసాగుతున్నాయి" అని సంజయ్ ఖన్నా అన్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, సామర్థ్యాన్ని ఆయన వెల్లడించనప్పటికీ, గతంలో సంస్థ యాజమాన్యం ఇచ్చిన సమాచారం ప్రకారం... ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఈ యూనిట్ నిర్మాణానికి సుమారు రూ.95,000 కోట్లు ఖర్చవుతుం దని అంచనా. ఈ వ్యూహాత్మక పెట్టుబడి బీపీసీఎల్ పెట్రోకెమికల్ వ్యాపార సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, భారతదేశాన్ని ప్రపంచ రిఫైనింగ్, పెట్రోకెమికల్ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని ఖన్నా వివరించారు.బీపీసీఎల్ రాబోయే 50 ఏళ్ల అవసరాలను తీర్చడానికి 'ప్రాజెక్ట్ ఆస్పైర్'ను చేపట్టింది. ఈ ప్రాజెక్టులో రిఫైనింగ్, మార్కెటింగ్, అప్‌స్ట్రీమ్ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, పెట్రోకెమికల్స్, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్స్, గ్యాస్ రంగాల్లోకి అడుగుపెట్టనుంది. "ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక సరికొత్త ఆలోచన"



అని ఆయన పేర్కొన్నారు.50 ఏళ్ల క్రితం కేవలం 3.8 మిలియన్ టన్నుల ముడి చమురును పెట్రోల్, డీజిల్‌గా మార్చే ఒకే ఒక రిఫైనరీతో ప్రారంభమైన బీపీసీఎల్, ఇప్పుడు 40.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మూడు రిఫైనరీలను కలిగి ఉంది. 50 ఏళ్ల క్రితం 3.6 మిలియన్ టన్నుల ఉత్పత్తులను విక్రయించిన సంస్థ, ఇప్పుడు 52.4 మిలియన్ టన్నులకు పైగా పెట్రోలియం ఉత్పత్తులను అందిస్తోంది. "అప్పట్లో మా టర్నోవర్ రూ.552 కోట్లు, లాభం రూ.1.7 కోట్లు. ఇప్పుడు టర్నోవర్ రూ.5 లక్షల కోట్లు దాటగా, లాభం రూ.13,275 కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు.2040 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించాలని బీపీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2035 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను నిర్మించాలని యోచిస్తోంది. ప్రస్తుతం సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 155 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 71 మెగావాట్ల సోలార్ ప్లాంట్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో 50 మెగావాట్ల రెండు విండ్ ఫారాల వంటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి.పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల కోసం సింగపూర్‌కు చెందిన సెంబ్‌కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో బీపీసీఎల్ ఒక బీనా రిఫైనరీ వద్ద 5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ యూనిట్‌ను ప్రారంభించింది. హైడ్రోజన్‌తో నడిచే బస్సులు, వీటీఓఎల్ విమానాల వంటి అత్యాధునిక ఆవిష్కరణలను కూడా సంస్థ అన్వేషిస్తోందని ఆయన తెలిపారు.

# భూసమస్యలను కాలయాపన లేకుండా త్వరగా పరిష్కరించాలి

**గుట్టలు గుట్టలుగా దరఖాస్తులు అరకొరగా పరిస్కారమా?**

**అన్నం పెట్టె అన్నదాతలను అరిగోసపెట్టకండి**

**జిల్లా అదనపు కలెక్టర్ ని కోరిన మద్దెల దినేష్**




**రామగుండం, తెలంగాణ దిశ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రేవన్యూ సదస్సులో జిల్లాలో చాలా మంది రైతులు వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోసం మీ సేవలలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సుల్లో, జిల్లా కేంద్రంలోని, మరియు స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయాలలో గత కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్న ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం కావడంలేదని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలేక్టరేట్ ఛాంబర్ లోని ప్రజావాణిలో అదనపు కలేక్టర్ వేణు గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ భూసమస్యలు పరిష్కారం కోసం బాధితులు వారి కుటుంబ సభ్యులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ, జిల్లా కలెక్టర్, స్థానిక మండలాల తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా అనేక విధాలుగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గొప్పగా ప్రచారం చేసి రైతంగం సమస్యలు పరిష్కరస్తామని గొప్పలు చెప్పడం జరిగిందని, గత ప్రభుత్వం ధరణి చట్టం వల్ల సరైన ఆప్షన్స్ లేక కబ్జా లో ఉన్న వారికి పట్టా పాస్ బుక్ లేక పోవడం, వారసులు మరణించిన వారి భూములను కూడా వారి కుటుంబ సభ్యుల పేర్ల పై క్రమబద్ధీకరణ చేయకపోవడం, భూమి ఎక్కువగా ఉంటే తక్కువగా, తక్కువగా ఉంటే ఎక్కువగా ఉండడం లాంటివి నమోదైనాయని, అలాగే గతంలో కొనుగోలు చేసిన భూములు పట్టా పాస్ బుక్ లలో అసైన్డ్ భూములని పడడం జరిగిందని, ఇలాంటివి భూ భారతి చట్టం ద్వారా అర్హులైన రైతులకు సవరణ చేస్తారునుకుంటే అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, దాని వల్ల రేవన్యూ సదస్సులు ఉపయోగం లేకుండా పోయిందని, అలాగే జిల్లాలో కొన్ని గ్రామాల్లో రాజకీయ నాయకుల, కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండ లతో బ్రతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వచ్చిన వారి భూములను అక్రమంగా ఆర్ఓఆర్ చేయించుకొని రైతు బంధు తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలను అక్రమంగా పొందుతూ వలస పోయిన వారికి అన్యాయం జరిగిందని, జిల్లాలో ఇంకా అనేక రకాల భూసమస్యల పరిష్కారానికి నోచుకోక బాధితులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యలను సులభంగా పరిష్కారం చేయాలనే ఆలోచనతో మేధావులతో చర్చించి భూభారతి చట్టం ప్రవేశపెట్టి దాని ప్రకారం బాధితులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుని నెలలు గడిచినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వం ఏమో భారీగా ప్రచారం చేస్తూ లోపు భూసమస్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, పరిష్కారం చేయలేదని దీని వల్ల భూసమస్యల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కావున జిల్లాలో ఉన్న ప్రతి భూసమస్యలను పరిష్కరించాలని, వాటి కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా వారికి న్యాయం చేయాలని కొరామని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడుతలలో 605 మండలాలో 10,889 రేవన్యూ సదస్సులు జరగ్గ 8,27,330 దరఖాస్తులు వచ్చాయాని సమాచారం, ఇందులో కేవలం 8.53 శాతం దరఖాస్తులనే అమోదించారని, ఇందులో ఆన్లైన్ లో నమోదు చేసిన దరఖాస్తులు 2.52 శాతమే ఉన్నాయని సమాచారం ఇక పెద్దపల్లి జిల్లాలో చూసుకుంటే వాటిని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. అన్నం పెట్టె అన్నదాతలను అరిగోస పెట్టకుండా రైతుల సమస్యలను పరిష్కరించాలని దినేష్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.

# భాగ్యనగరానికి బీచ్..!

**హైదరాబాద్, తెలంగాణ దిశ :**పర్యాటకులను ఆకర్షించే అద్భుతమైన చారిత్రక కట్టడాలు, సంస్కృతికి హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. అయితే, సముద్ర తీరం లేకపోవడంతో బీచ్ అనుభూతిని పొందాలంటే నగరవాసులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై ఆ అవసరం లేదు. ముత్యాల నగరానికి త్వరలో కృ త్రిమ బీచ్ అందాలు తోడవ్వబోతున్నాయి.ఈ కృత్రిమ బీచ్‌ను నిజమైన బీచ్‌కు ఏమాత్రం తగ్గకుండా రూపొందించనున్నారు. ఇక్కడ సందర్శకుల కోసం అనేక ఆకర్షణీయమైన ఏర్పాట్లు చేయబోతున్నా రు. జల విలాసాలు... ఈ ప్రాజెక్టులో ము ఖ్యంగా ఆకట్టుకునే అంశం నీటిపై తేలియాడే విల్లాలు. వీటితో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు కూడా ఏర్పాటు చేస్తారు. సాహస క్రీడలు... థ్రిల్ కోరుకునే వారి కోసం బంగీ జంపింగ్, స్కేటింగ్, సెయిలింగ్ వంటి సాహస క్రీడలు అందుబాటులో ఉంటాయి.వీటికి తోడు ప్రత్యేకంగా వింటర్ స్పోర్ట్స్‌ను కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కుటుంబ వినోదం... కుటుంబంతో కలిసి ఆనందించేందుకు వీలుగా పార్కులు, పిల్లల ఆట స్థలా లు, సైక్లింగ్ జోన్లు, జాగింగ్ ట్రాక్లు ఉంటా యి. అదనపు ఆకర్షణలు.. ఫుడ్ కోర్టులు, థియేటర్లు, అలంకార ఫౌంటెన్లు, వేవ్ పూల్స్ వంటి విశ్రాంతి స్థలాలు సందర్శకులను కట్టిపడేస్తాయి. అన్ని రకాల సదుపాయాలతో ఇది కేవలం ఒక బీచ్గా కాకుండా, ఒక సంపూర్ణ వినోద కేంద్రంగా మారబోతోంది.ఔటర్ రింగ్ రోడ్కు సమీపంలో ఉండటంతో నగరంలో ఎక్కడి నుంచైనా సులభంగా చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయి తే హైదరాబాద్ పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.హైదరాబాద్‌లో మొట్టమొదటి అర్టిఫిషియల్ బీచ్ ఈ ఏడాది డిసెంబర్‌లో కొత్వాల్ గూడ వద్ద ప్రారంభం కానుంది. రూ.225 కోట్ల బడ్జెట్‌తో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, సముద్ర తీర అనుభవాన్ని అందించే మానవ నిర్మిత సరస్సు. ఇక్కడ అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫ్లోటింగ్ విల్లాస్, వేవ్ పూల్స్ వంటి సౌకర్యాలతో నగరవాసులకు వారాంతపు వినోదాన్ని అందించనుంది.సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ అర్టిఫిషియల్ బీచ్, సముద్ర తీరాన్ని పోలిన అనుభవాన్ని అందించేలా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ) ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర టూరిజం రంగంలో కీలకమైన అడుగుగా చెబుతున్నారు. ఈ అర్టిఫిషియల్ బీచ్ కేవలం ఇసుక, నీటితో మాత్రమే పరిమితం కాదు. ఇందులో ఫ్లోటింగ్ విల్లాస్, స్టార్-కేటగిరీ హోటళ్లు, వేవ్ పూల్స్, ఫుడ్ కోర్టులు, థియేట్రికల్ వేదికలు, డెకరేటివ్ ఫౌంటైన్స్, పార్కులు, సైక్లింగ్ ట్రాక్‌లు, స్కేటింగ్, బంజీ జంపింగ్, సెయిలింగ్, సిమ్యులేటెడ్ వింటర్ స్పోర్ట్స్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఈ సౌకర్యాలు కుటుంబాలకు ఒక రోజంతా ఆనందించే అనుభవాన్ని అందించేలా సిద్ధం చేస్తారు. తెలంగాణలో టూరిజం రూ. 15,000 కోట్ల స్థాయిలో ఉంది. ఈ అర్టిఫిషియల్ బీచ్ ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను గ్లోబల్ టూరిజం మ్యాప్‌లో ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ నగరవాసులకు నగరం వెలుపల ప్రయాణం చేయకుండానే వారాంత వినోదాన్ని అందించడంతో పాటు, హైదరాబాద్‌ను ఒక డైనమిక్ అర్బన్ రిట్రీట్‌గా రూపొందించనుంది.

## అసిఫ్ నగర్ పిఎస్ హెచ్ఎం ఉద్యోగ విరమణ సన్మానం



**కరీంనగర్, తెలంగాణ దిశ :**ఎంపీపీఎస్అసిఫ్ నగర్ పి ఎస్ హెచ్ఎం చేన్నమనేని ఆంజనేయరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికిటి పి టి ఎఫ్ జిల్లా శాఖ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంకె రామచంద్రారెడ్డి మాట్లాడు తూ... ఆంజనేయరావు 29 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విద్యా రంగానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, రాష్ట్ర కౌన్సిలర్ కోలుగూరి కిషన్ రావు, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోల రాజమల్లు, జిల్లా బాధ్యులు ఆర్. చంద్రశేఖర రావు, ఎన్.బాలయ్య, రాజశేఖర్ రెడ్డి తదితరులు హాజరై సన్మానించారు.

## వివేకా హత్య కేసు, సుగాలి ప్రీతి..

# కేసులను ఛేధించడం ఎలా

**విజయవాడ, తెలంగాణ దిశ :**ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా వాటికి ప్రాణం వచ్చినట్లు అయ్యింది. ముఖ్యంగా అమరావతికి ఊపిరి పోసింది కూటమి ప్రభుత్వం. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించగలిగింది. అయితే రాష్ట్రంలో సంచలనంగా మారిన వివేకానంద రెడ్డి హత్య కేసు, సుగాలి ప్రీతి హత్య కేసులు కూడా త్వరగా ఛేదించి నిందితులకు శిక్షపడేలా కూటమి ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కలిగింది. కానీ ఏడాదిన్నర అవుతున్న ఈ రెండు కేసులు కనీస స్థాయిలో కూడా ముందుకు కదలకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఈ రెండు కేసులను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందన్న ఆరోపణలు, అనుమానాలు ఉన్నాయి. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి వీటినే లేవనెత్తింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రెండు కేసులను తేల్చేస్తామని ప్రకటనలు చేశారు. అందుకే టిడిపి మెడకు వివేకానంద రెడ్డి హత్య కేసు.. జనసేన మేడకు సుగాలి ప్రీతి కేసు చుట్టుకున్నాయి. వాటిని తేల్చకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ రెండు పార్టీలు మూల్యం చెల్లించుకోవడం తప్పదువైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంచలనంగా మారింది. గుండెపోటు, నారా సుర రక్త చరిత్ర, సిబిఐ అంటూ రకరకాలుగా వైసిపి దారులు మళ్లించింది. కానీ ఆ గొడ్డలి వేటు రక్తపు మరకలు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూపించాయి. ఈ హత్య ఆరోపణలన్నీ వైఎస్ కుటుంబ సభ్యులు చుట్టే తిరిగాయి. అవినాష్ రెడ్డి నేరస్తుడు అంటూ వివేక కుమార్తె సునీత, జగన్ సోదరి షర్మిల టార్గెట్ చేశారు. అందుకు తగ్గ ప్రాథమిక ఆధారాలను కూడా బయటపెట్టారు. అయినా సరే వైసీపీ హయాంలో కేసు విచారణ అడుగు ముందుకు పడలేదు. అవినాష్ రెడ్డి చుట్టూ జగన్ వలయంగా ఏర్పడి కాపాడగలిగారు అన్నది బహిరంగ రహస్యం.వివేకా కేసులో సునీతకు న్యాయం జరగాలి.. హూ కిల్డ్ బాబాయ్ అన్న ప్రశ్నకు జవాబు చెప్పాలి అంటూ గత ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ భారీ స్లోగన్ ఇచ్చింది. జగన్మోహన్ రెడ్డితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కు పెట్టింది. దోషులకు కొమ్ముకాస్తున్నారంటూ జగన్ పై నేరుగా టిడిపి కార్యకర్తల నుంచి నేతల వరకు విమర్శలు చేస్తూనే వచ్చారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర సమీపిస్తుంది. ఇంకా వివేకా కేసు విషయంలో అసలు వాస్తవాలు బయటకు రావడం లేదు. సునీత ఆరోపిస్తున్న వ్యక్తులు ధైర్యంగా తిరగ గలుగుతున్నారు. వివేకా కుమార్తె సునీత పోరాటానికి ఫలితం దక్కలేదు. కానీ వైసీపీ హయాంలో సునీతతో పాటు ఆమె భర్తపై పెట్టిన కేసులను మాత్రం కోర్టు కొట్టి వేయడం ఉపశమనం. అంతకుమించి ఈ కేసు ముందుకు సాగలేదు. అధికారుల సైతం ఈ కేసు విచారణ పూర్తయిందని కోర్టుకు నివేదించారు. ఈ మొత్తం ఎపిసోడ్లో ఇంకా గందరగోళం నడుస్తోంది.ఇదిలా ఉంటే సుగాలి ప్రీతికేసు జనసేన మేడకు చుట్టుకుంది. 14 సంవత్సరాల గిరిజన బాలికను దారుణంగా హత్య చేశారు. చేయకూడని పని చేసి మట్టుపెట్టారు.

ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. అయితే ఈ కేసు మూలాలను, సాక్షాలను వైసిపి ప్రభుత్వం తుడిచేసింది అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారుపవన్ కళ్యాణ్. సుగాలి ప్రీతి హత్యకు గాను ఆమె కుటుం బానికి న్యాయం చేయాలని.. వారి పోరాటాలకు ఫలితం దక్కాలి అంటూ నాడు వైసిపి ప్రభుత్వ హయాంలో పవన్ హీరో చిత పోరాటం చేశారు. దీంతో ఈ కేసు బాధ్యత జనసేనపై పడింది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉండడంతో ఇప్పుడు పవన్ ఈ కేసును తేల్చాల్సి వస్తోంది. సుగాలి తల్లి నేరుగా పవన్ పై ఇప్పుడు విమర్శలు చేయడంతో ఆయన స్పందించాల్సి వచ్చింది.

జనసేన పోరాట ఫలితం మూలంగానే ఆ కుటుంబానికి న్యాయం జరిగిందని.. కానీ సుగాలి ప్రీతి కేసు లో నిందితులకు శిక్ష పడితేనే అసలు న్యాయం జరిగినట్టని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే ఈ రెండు కేసులను టిడిపి కూటమి తేలిగ్గా తీసుకుంటే మాత్రం ఇబ్బందికరమే.ఈ రెండు కేసులలో అసలు దోషులు ఎవరు? అనేది నిరూపించ లేకపోతే టిడిపి కూటమికి ఇబ్బందికరమే. నిరూపించ గలిగితే మాత్రం వైసీపీ అరాచకానికి ఫుల్ స్టాప్ పెట్టిన వాళ్ళు అవుతారు.

## బదిలీపై వెళుతున్న జెడికి వీడ్కోలు..

## కొత్త జెడికి స్వాగతం పలికిన యాదవులు

పెద్దపల్లి:పెద్దపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేసిన బి.శంకర్ పదోన్నతిపై ఇటీవల మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో విజయ్ భాస్కర్‌బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన శంకర్ ను, నూత నంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయభాస్కర్ ను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, ధర్మారం మండల అధ్యక్షులు, జంగ మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా..

## రష్మికా చిట్టి చెల్లెలు.. భవిష్యత్ లో హీరోయిన్!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా పరిచయం అవసరం లేని పేరు. పాన్ ఇండియాలో అమ్మడిప్పుడో సంచలనం. వరుస విజయాలతో ఓ బ్రాండ్ గా మారింది. తెలుగు, హిందీలో ఎంత మంది హీరోయిన్లు ఉన్నా? రష్మిక మాత్రం సంథింగ్ స్పెషల్ గా మార్కెట్ లో వెలిగిపోతుంది. స్టార్ హీరోలే అమ్మడితో కలిసి నటించడానికి క్యూ కడుతున్నారు. భవిష్యత్ లో మరిన్ని శిఖరాలను అధిరోహించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది. మార్కెట్ కు తగ్గట్టు పారితోషికంగా భారీగానే అందుకుం టుంది. కెరీర్ పరంగా కొన్నాళ్ల పాటు చూసుకునే పనిలేదు. ఇక ఖాళీ సమయం దొరికిందంటే కుటుంబంతో అంతే ఆస్వాదిస్తుంది. మామ్ -డాడ్ తో ఉన్న వీడియోలను నెట్టింట పోస్ట్ చేస్తుంది. అయితే ఈ అమ్మడికి ఓ చిట్టి చెల్లెలు ఉ ందన్నది? పెద్దగా ఎవరికీ తెలియదు. చిట్టి చెల్లెలు అంటే ఏకంగా మేక పిల్ల ఎక్కించుకుని మరీ తిప్పేంత చెల్లెలు ఉంది? అన్నది ఇప్పుడే బయటకు వచ్చింది. రష్మిక వయసు 29 సంవత్సరాలు కాగా...చెల్లితో వయసు వ్యత్యాసం 16 ఏళ్లు ఉంది. ఈ విషయాన్ని రష్మిక స్వయంగా తెలిపింది.

## కొట్టుమిట్టాడుతున్న మృణాల్..

హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది.పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది. సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ,సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బజ్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది.



## మరో కొత్త బిజినెస్‌లోకి సమంత..!



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్ గా సినిమాల విషయంలో చాలా తక్కువగా వార్తల్లో నిలుస్తున్నా రు. సమంతపై వార్తలొస్తున్నప్పటికీ అవి ఆమె సినిమాలకు సంబంధిం చినవి కాకుం డా తన పర్సనల్ విష యాల గురించే ఎక్కువగా వస్తున్నా యి. ఎన్నో ఛాలెంజింగ్ రోల్స్ తో పాటూ చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్లను చేస్తూ వచ్చిన సమంత ఇటీవల ఎలాంటి పెద్ద సినిమాల్లోనూ నటిం చింది లేదు. పెద్ద సినిమాల్లో నటిం చక పోవడమే కాకుండా ఎలాంటి పెద్ద ప్రాజెక్టునీ అనౌన్స్ కూడా చేయలేదు. దీంతో సమంత తర్వాతి ప్రాజెక్టు ఏంటా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం సమంత ఇప్పుడు మరో కొత్త వెంచర్ లోకి అడుగుపెడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే నటిగా, నిర్మాతగా, వ్యాపారవేత్తగా సక్సెస్ అయిన సమంత ఇప్పుడు మరో కొత్త బిజినెస్ లోకి ఎంటరవుతున్నారని సమాచారం. అదే లగ్జరీ పెర్ఫ్యూమ్. కేవలం కొత్త పర్ఫ్యూమ్ ను స్టార్ట్ చేయడమే కాకుండా దాన్ని ప్రీమియం లైఫ్ స్టైల్ బ్రాండ్ గా మార్చడానికి సమంత ప్రయత్నిస్తున్నారని సమంత సన్నిహిత వర్గాలంటున్నాయి. ఈ నేపథ్యంలోనే కాన్సెప్ట్ నుంచి బ్రాండింగ్ వరకు ప్రతీ దానిలోనూ సమంత ఇన్వాల్వ్ అవుతూ జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలుస్తోంది. ఫ్యాషన్ రంగంలో ఎప్పుడూ ముందుండే సమంత ఈ ఫ్యాషన్ ప్రాజెక్టును సక్సెస్‌ఫుల్ గా మార్చాలని డిసైడై అందుకు తగ్గ అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇది సక్సెస్ అయితే సమంత కెరీర్లోనే ఓ కొత్త అధ్యాయం సృష్టించినట్టు అవుతుంది. సినిమాల విషయానికొస్తే సమంత వరుస పెట్టి సినిమాలను ఓకే చేయకుండా స్క్రిప్ట్స్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. గతేడాది మొత్తం మయోసైటిస్ వల్ల సినిమాలకు దూరంగా ఉన్న సమంత ఇప్పుడు తన కంబ్యాక్ చాలా స్ట్రాంగ్ గా ఉ ండాలని దానికి తగ్గ కథలనే ఎంచుకుంటున్నారు. ఇప్పటివరకైతే సమంత ఎలాంటి ప్రాజెక్టుకీ సైన్ చేయలేదు కానీ రెండు ప్రాజెక్టులు చర్చల దశల్లో ఉ న్నట్టు తెలుస్తోంది. అందులో ఒక సినిమా తెలుగు కాగా మరోటి బాలీవుడ్ ప్రాజెక్టని, స్టార్ డైరెక్టర్లు ఈ సినిమాలకు దర్శకత్వం వహించనున్నారని అంటున్నారు. అయితే సమంత ఈ రెండు సినిమాలు ఫైనల్ అయ్యే లోపు తన పర్ఫ్యూమ్ బిజినెస్ తో అందరినీ ఎట్రాక్ట్ చేసేలా కనిపిస్తున్నారు.

## అందుకోసమే అయితే పొలం పనులు చేస్తా..!

సత్యదేవ్ కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా పరిచయ మై ప్రధాన పాత్రలకు ప్రమోట్ అయిన నటుడు. వైవిధ్యమైన నటనతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నాడు. లెజెండరీ చిరంజీవే సత్యదేవ్ నటనకు ఫిదా అయిన సందర్భం తెలిసిందే. 'గాడ్‌ఫాదర్' లో విలన్ పాత్రకు చిరుయువ నటుడి ఏరికోరి మరీ తీసుకున్నారు. ఎలాంటిపాత్రైనా అవలీలగా పోషించగల నటుడు కావడంతో? ఈతరహా అవకాశాలు అందుకుంటున్నా డు. ఇటీవలే రిలీజ్ అయిన 'కింగ్ డమ్'లో సత్యదేవ్ కీలక పాత్రతో అలరించిన సంగతి తెలిసిందే. విజయ్ దేవరకొండకు అన్నయ్య పాత్రలో ప్రేక్షకుల్ని అలరించాడు. ప్రస్తుతం నటుడిగా కొన్ని సినిమాలతో బిజీగా ఉన్నాడు. నటుడిగా పారితోషికం కూడా మార్కెట్ ఆధారంగా అందుకుం టున్నాడు. అయితే సత్యదేవ్ ముందుకు ఓ ఇంట్రెస్టింగ్ క్వశ్చన్ వెళ్లింది. సినిమాల్లోకి రావడానికి కారణంగా ఫ్యాషన్ తోనా? పారితోషికం కోసమా? అనే ప్రశ్న ఉత్పన్నమైంది. అందుకు సత్యదేవ్ తాను కేవలం ఫ్యాషన్ తో మాత్రమే సినిమాల్లోకి వచ్చినట్లు తెలిపారు. చెప్పుకోవడా నికి సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఉన్నా? మనసంతా సినిమాలపై ఉండటంతో ఉద్యోగం చేస్తూనే సినిమా ప్రయత్నాలు చేసి సక్సెస్ అయినట్లు తెలిపారు. కేవలం డబ్బు కోసమే సినిమాలను అనుకుంటే? తన ఊరి వెళ్లి పొలం పనులు చేసుకున్నా డబ్బు వస్తుందన్నారు.



## నాని టైర్-2 హీరోనా..?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకు పోతున్న విషయం తెలిసిందే. వరుస హిట్స్ తో ఫుల్ జోష్ లో ఉన్న ఆయన.. ఇప్పుడు మరిన్ని సినిమాలతో బిజీగా ఉన్నారు. క్రేజీ ప్రాజెక్టులు తన లైనప్ లో చేర్చుకుంటున్నారు. రీసెంట్ గా హిట్-3తో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకున్న నాని.. అంతకుముందు హ్యాట్రిక్ సాధించారు. దసరా మూవీతో మంచి హిట్ సొంతం చేసుకున్న నేచురల్ స్టార్.. ఆతర్వాత హాయ్ నాన్న మూవీతో మెప్పించారు. మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అనంతరం సరిపోదా శనివారంతో ఇంకో హిట్ ను సాధించారు. ఇప్పుడు హిట్-3తో వరుసగా నాలుగో విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ప్యారడైజ్ మూవీ లో నటిస్తూ బిజీగా ఉన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో రూపొందుతోంది. వచ్చే ఏడాది మార్చి 26న రిలీజ్ కానున్న ఆ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. రీసెంట్ గా లీక్ అయిన నాని లుక్.. వాటిని మరింత పెంచింది. హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందనుంది. ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంటారని అంతా అప్పుడే ఫిక్స్ అయిపోయారు. అదే సమయంలో టాలీవుడ్ టైర్-2 హీరోల్లో నాని ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకు న్నారు. అనేక విషయాల్లో నాని టాప్ లో ఉన్నారు. కొంతకాలంగా ఆయన నటిస్తున్న సినిమాలు అన్ని.. స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తున్నా యి. బలమైన బాక్సాఫీస్ పుల్ ను చూపిస్తున్నా యి. ఓవర్సీస్ లో కూడా మిలియన్ డాలర్ మార్క్ క్రాస్ చేస్తున్నాయి. అక్కడ కూడా నానికి మంచి ఫ్యాన్‌బేస్ ఉంది. దీంతో ఆయన నటించిన సిని మాలు ఫారిన్ లో కూడా సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తున్నాయి. ముఖ్యంగా నేచురల్ స్టార్ సినిమాలు మినిమమ్ గ్యారంటీ అంతా ఫిక్స్ అయ్యేలా క్రేజ్ సంపాదించుకున్నారు. వర్త్ బుల్ మూవీస్ అనేలా స్టాంప్ వేసుకున్నారు. అదంతా ఆయన స్క్రిప్ట్ సెలక్షన్ వల్లే అని చెప్పాలి. ఎందుకంటే ప్రేక్షకులు భావోద్వేగపరంగా కనెక్ట్ అయ్యే కథలు మాత్రమే నాని ఎంచుకుంటున్నారు. అటు కమర్షియల్ గా.. ఇటు కంటెంట్ బేస్డ్ గా సమతుల్యం చేసుకుంటున్నారు. ముఖ్యంగా యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు. ఓవరాల్ గా టైర్-2లో ఎవరూ చేరుకోలేని స్టేజ్ కు చేరుకున్నా రని అంతా అంటున్నారు. అదే సమయంలో టైర్-2 కాదు.. నాని టైర్ -1 హీరో అనే చెప్పాలి. సెకెండ్ టైర్ నుంచి ఎప్పుడో ఫస్ట్ టైర్ కు వెళ్లిపోయారు. వరుస హిట్స్ తో తన రేంజ్ ను పెంచుకున్నారు. అందుకే ఇప్పుడు ఆయన టైర్-2 హీరో కాదు.. అంతకుమించే. అయితే నానికి మాత్రం టైర్-2, టైర్-1 వంటి పదాలు అస్సలు నచ్చవన్న విషయం తెలిసిందే.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215